WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం 31 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 244
పేజీలు: 08 | వెల: రూ.2:00




## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

వాషింగ్టన్,ఆగస్ట్30(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తృత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై

మిగతా 2 లో..



## రైతులపై స్పందన లేని సీఎం రేవంత్

### బీజేఎల్‌పినేత ఎలేటి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ

మిగతా 2 లో..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేబినెట్ మరోసారి స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. రిజర్వేషన్లు 50 శాతం మించవద్దన్న నిబంధనను తొలగించేందుకు పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లును నేడు అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ అంశంపై ఆర్డినెన్స్ ఆమోదం పొందనందున బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ తీర్మానం చేసి పంపించాలని కేబినెట్ నిర్ణయించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉండటం మరోవైపు సెప్టెంబరు 30 నాటికి పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో దీనిపై మంత్రులు అన్ని కోణాల్లో చర్చించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వమే నేరుగా ఉత్తర్వులు ఇవ్వాలని నిర్ణయించారు. బీసీలకు 42శాతం ఎస్సీ, ఎస్టీలకు 2001జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనున్నారు. మరోవైపు రిజర్వేషన్లు యాభై శాతం దాటవద్దన్న నిబంధనను తొలగిస్తూ కేబినెట్ పంపించిన ఆర్డినెన్స్ ముసాయిదాను కూడా గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. ఆ ఆర్డినెన్స్ ముసాయిదాను బిల్లు రూపంలోకి మార్చి రేపు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కేబినెట్ తీర్మానించింది. న్యాయపరమైన సలహాలన్నీ తీసుకున్న తర్వాత అన్ని కోణాల్లో చర్చించాకే ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు జీవో

## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

### రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

**సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు**

**ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లు సిఫార్సు**

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

మిగతా 2 లో..



## చైనాలో భారత ప్రధాని మోదీకి ఘన స్వాగతం

- 'వందేమాతరం' నినాదాలతో హోరెత్తిన విమానాశ్రయం
- ఏడేళ్ల తర్వాత చైనాలో అడుగుపెట్టిన భారత ప్రధాని
- జిన్ పింగ్‌తో అత్యంత కీలక సమావేశం
- సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత జిన్‌పింగ్‌తో భేటీ
- ఆసక్తికరంగా మారిన ఇరు దేశాల మధ్య భేటీ
- ద్వైపాక్షిక సంబంధాల మెరుగు దిశగా భారత్ అడుగులు
- జపాన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- మోదీకి స్వాగతం పలికిన జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా
- ఇరుదేశాల మధ్య కీలక పెట్టుబడులు, ఒప్పందాలు

టియాంజిన్,ఆగస్ట్30(సాక్ష్యం): షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనాకు చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. శనివారం సాయంత్రం టియాంజిన్‌లోని బిన్హాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు బ్రహ్మరథం పట్టారు. భారతీయ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆయన్ను ఆహ్వానించారు. 'వందేమాతరం',

మిగతా 2 లో..



## పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సీఎం రేంవత్ రెడ్డి
- ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం
- విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు
- సురవరంకు నివాళి అర్పించిన నేతలు

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు.

మిగతా 3 లో..

## ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ

**దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం**

**మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి**

**మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం**

- మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి
- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- సంతాప చర్చలో కేటీఆర్ వెల్లడి
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా
- కాళేశ్వరం, బీసీ బిల్లుపై నేడు చర్చ

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు

మిగతా 2 లో..



## సీఎం రేవంత్‌తో సీఎస్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో

మిగతా 2 లో..

## ఎరువుల కొరతపై విమర్శలు

- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కేటీఆర్, హరీష్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పిసి ఘోష్ కాదు.. సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం

మిగతా 2 లో..

## గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



## రెండు రోజులంటే ఎలా?

- కాళేశ్వరంపై చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద

మిగతా 3 లో..



## గోదావరికి పోటెత్తిన వరద

### నీట మునిగిన బాసర వీధులు

ఆదిలాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం): నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించుకోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు జీవో



మొదటిపేజీ తరువాయి..

చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ- వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యైబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమిర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

మొదటిపేజీ తరువాయి..

డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు ??వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



మొదటిపేజీ తరువాయి..

ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## రైతులపై స్పందన లేని సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ-ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి..

మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు.1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు.

## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.




# చైనాలో భారత ప్రధాని మోదీకి ఘన స్వాగతం

మొదటిపేజీ తరువాయి..

'భారత్ మాతా కీ జై' అంటూ దేశభక్తి నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. జపాన్ పర్యటన ముగించుకుని నేరుగా చైనాకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతంపై సంతోషం వ్యక్తం చేశారు. "చైనాలోని భారత సమాజం టియాంజిన్‌లో ఎంతో ప్రత్యేకమైన స్వాగతం పలికింది" అని ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా తెలియజేశారు. ఎస్‌సీవో సదస్సులో భాగంగా వివిధ దేశాల అధినేతలతో లోతైన చర్చలు జరపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని మోదీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ వార్షిక సమ్మిట్‌లో ప్రధాని పాల్గొననున్నారు. టియాన్ జిన్‌లో రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ ఉంటుంది. ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో ప్రధాని మోదీ భేటీ కానున్నారు. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో వీరిద్దరి భేటీ ప్రాముఖ్యతను సంతరించుకుంది. అటు చైనాతోనూ ట్రంప్ వివాదం పెట్టుకున్నారు. ఈ పరిస్థితుల్లో వీరి భేటీ ఆసక్తికరంగా మారింది. 2020లో గల్వాన్ ఘర్షణ, తూర్పు లడఖ్‌లో సైనిక ప్రతిష్టంభన కారణంగా భారత్-చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ భేటీలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. మోదీ ఒక ఇంటర్వ్యూలో భారత్-చైనా సంబంధాలు చాలా ముఖ్యమని, రెండు దేశాల మధ్య శాంతి, సహకారం ప్రాంతీయ, ప్రపంచ శ్రేయస్సుకు దోహదపడతాయని చెప్పారు. ఈ నెలలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో పర్యటించారు. సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయడానికి.. రెండు దేశాల మధ్య విమాన సేవలు, వీసా సౌకర్యాలను తిరిగి ప్రారంభించడానికి ఆయన అంగీకరించారు. ఈ సమావేశంలో మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కూడా చర్చలు జరపనున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు, ఉక్రెయిన్‌తో రష్యా వివాదం, గాజా పరిస్థితులపై వీరు చర్చించే అవకాశం ఉంది. అమెరికా విధించిన సుంకాలు భారత్-అమెరికా సహకారాన్ని దెబ్బతీశాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భారత్, రష్యా, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు ట్రంప్ భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ఈ పరిస్థితి భారత్‌ను చైనా, రష్యాతో మరింత సన్నిహితంగా ఉండేలా చేసింది. ఆ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం మెరుగుపరుచుకునే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోదీతోనే ఉన్నారు. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి %జ్రీ% 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు.రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు.ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్-జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవడానికి ముందు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం (ఆగస్టు 30 ) ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో మాట్లాడారు. ఆగస్టులో ఇద్దరు నాయకుల మధ్య జరిగిన రెండవ టెలిఫోన్ సంభాషణ ఇది. జెలెన్స్కీతో జరిగిన సంభాషణ గురించి ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. ఉక్రెయిన్ నాయకుడి పిలుపునకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి పునరుద్ధరణకు భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ (%జూ%) శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి టియాంజిన్‌లో జెలెన్స్కీ ప్రత్యర్థి, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ చర్చలు జరపడానికి ఒక రోజు ముందు ఇద్దరు నాయకుల మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీతో టెలిఫోన్‌లో మాట్లాడారని, ఉక్రెయిన్‌కు సంబంధించిన ఇటీవలి పరిణామాలపై అధ్యక్షుడు జెలెన్స్కీ తన దృక్పథాన్ని పంచుకున్నారని పీఎంవో తన ప్రకటనలో తెలిపింది. "ప్రస్తుత సంఘర్షణ, దాని మానవీయ కోణం, శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి చేసే ప్రయత్నాలపై అభిప్రాయాలను పంచుకున్నాము. ఈ దిశలో అన్ని ప్రయత్నాలకు భారతదేశం పూర్తిగా మద్దతు ఇస్తుంది" అని ప్రధాన మంత్రి మోదీ సామాజిక మీడియా %శ%లో ఒక పోస్ట్‌లో రాశారు.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం



మొదటిపేజీ తరువాయి..

సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా తెచ్చుకున్నారని అన్నారు. సీపీఐ కార్యాన్ని, ఎంపీగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు ఆదర్శమయ్యేలా చేసారు. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బీఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వాలను దిందడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సీఎం అన్నారు. రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యూనిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యూనిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.

రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్టు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు.

## రామాయణపై ఆసక్తికర విషయాలు

ముంబై,ఆగస్ట్30(సాక్షం): రెండు భాగాలుగా, 4వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న రామాయణపై ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత నమిత్ మల్హోత్రా చెబుతున్నారు. ఇకపోతే ఏదైనా సినిమాను, కథను రెండు భాగాలుగా చెప్పాల్సి వచ్చినప్పుడు మొదటి భాగం ఎక్కడ ముగిస్తారన్నది చాలా ముఖ్యం 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' అన్న ప్రశ్న 'బాహుబలి' విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అందరికీ తెలిసిన ఇతిహాస గాథను బాలీవుడ్‌లో 'రామాయణ'గా తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది. మరి ఈ భాగం ఏ సన్నివేశంతో ముగిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. దానిపైనే చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. రాముడికి సీత జాడ గురించి 'జటాయువు' ఇచ్చే సందేశంతో ఫస్ట్ పార్ట్‌ను ముగిస్తారట. 'రామాయణ మొదటి భాగం జటాయువు మరణంతో ముగుస్తుంది. జటాయువుకు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇస్తారు. ఈ సన్నివేశంతో సీతాదేవిని ఎవరు అపహరించారో రాముడికి తెలుస్తుంది. అసలు యుద్ధం పార్ట్-2లో ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రను కన్నడస్టార్ యశ్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడి క్రూరత్వం, దయ, కనికరంలేని రాక్షస రాజుగా ఈ పాత్రను పూర్తిగా ఆవిష్కరిస్తారట. అందుకోసం ప్రత్యేకంగా కొన్ని సన్నివేశాలను డిజైన్ చేస్తున్నారు. అసలు రావణబ్రహ్మ నేపథ్యాన్ని ఒక్కగురువుపైవేదేలా తెరపై ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని రామాయణ టీమ్ స్వయంగా పంచుకుంది. దాదాపు రూ.4 వేల కోట్లతో తెరకెక్కుతున్న 'రామాయణ'కు నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.


కెనరా బ్యాంక్
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619-Transstroy-REDEMPTION NOTICE-2025 తేదీ: 29.08.2025

విమోచన నోటీస్

**మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్న రుణగ్రహీత** 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్, 500073. రిజి. ఆఫీస్: ఇం. నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. ఫ్లాట్ నెం. 201, 202A & 202B, గుట్టల బేగంపేట, కావూరి హిల్స్, హైదరాబాద్-500081. **ప్రిన్సిపల్ ఆఫీస్:** 8-2-293182/N6111, పి నెం. 60 & 61, A.R నెం. 1 & 5, జూబ్లీ హిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., హైదరాబాద్ 500033. **శ్రీ శ్రీధర్ చెరుకూరి [ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్వ ఛైర్మన్ & MD & హామీదారు] S/o శ్రీ చెరుకూరి జగన్నాథ రావు,** R/o ఫ్లాట్ నం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

**శ్రీమతి ఆర్ లీలా కుమారి మరణించినప్పటి నుండి (మునుపటి డైరెక్టర్/ గ్యారెంటర్) కింది వారు Lrs ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు:**

**శ్రీ ఆర్ సాంబశివ రావు (LRగా భర్త)** H నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి మార్ని దేవికా రాణి (LR గా కుమార్తె)** W/o **శ్రీ నారయ్య చౌదరి,** హెచ్. నం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522007. **శ్రీమతి ముత్తవరపు లక్ష్మి (LRగా కుమార్తె)** W/o **శ్రీనివాస బాబు,** హెచ్.నెం: 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007 **శ్రీ రాయపాటి రంగారావు (LR గా కుమారుడు)** S/o **శ్రీ R సాంబశివ రావు,** హెచ్. నెం: 5-91-25, లక్ష్మీపురం, గుంటూర్, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీ రాయపాటి రంగారావు (తనఖాదారు)** S/o**శ్రీ R సాంబశివ రావు,** హెచ్. నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007.

**విషయం: SARFAESI యాక్ట్ 2002 సెక్షన్ 13 (8) కింద విమోచన హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

**తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం హైదరాబాద్‌లోని గౌరవనీయ హైకోర్టు న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు, తనఖాదారునికి సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోవడానికి ఈ నోటీసు జారీ చేయబడింది.**

**మీకు తెలుసు, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 23.01.2019న ఫాలో-అప్ కోసం డిమాండ్ నోటీసు జారీ చేశారు, మీరు రూ.936,07,46,480/- (తొమ్మిది వందల ముప్పై ఆరు కోట్ల ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల ఎనభై మాత్రమే) మొత్తాన్ని వడ్డీతో పాటు రియలైజేషన్ అయ్యే తేదీ వరకు చెల్లించాలని కోరడం జరిగింది.**

**పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 30.10.2019న గుంటూరు ఆస్తులకు మరియు 31.10.2019న హైదరాబాద్ ఆస్తులకు సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారు మరియు దానిని 01.11.2019న ఈ క్రింది వార్తాపత్రికలలో** ప్రచురించారు: * ఆంధ్రజ్యోతి

**అందువల్ల మేము మళ్ళీ ఈ నోటీసు జారీ చేస్తున్నాము మరియు 23.01.2019 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా లయబిలిటీని డిశ్చార్జ్ చేయడానికి మీకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా పూర్తిగా వడ్డీతో మరియు ఖర్చు మొదలైన వాటితో, బ్యాంకు ఛార్జీలు మరియు ఖర్చులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు తిరిగి చెల్లించాలి మరియు బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందాలి, లేకుంటే క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదాన్ని పేర్కొంటూ అమ్మకపు నోటీసు వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.**

**(ఎ) ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా (సి) ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.**

**SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మీరు అర్హులు, లేకుంటే సెక్షన్ 13 (8) ప్రకారం ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది. ఇది పేర్కొన్న చట్టం లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు.**

వివరాలు మరియు స్థిరాస్తుల పూర్తి వివరణ

**లాట్ నం.1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరు మీద ఉన్న డా. నెం.1736/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.203లోని 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో పాటు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.204, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఫ్లాట్ నం.201 మరియు 202 కారిడార్.**

**2. హైదరాబాద్‌లోని దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్.లీలా కుమారి పేరు మీద ఉన్న డాక్యుమెంట్ నెం.1735/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్ స్థలం, 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో సహా మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.203, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.201 మరియు 202 కారిడార్.**

**N.B: ఫ్లాట్ నెం.203 & 204 అనే రెండు ఫ్లాట్‌లను కలిపి ఒక యూనిట్‌గా చేశారు.**

**1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5880/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 48 చదరపు గజాలు లేదా 40.13 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న 4 (ఫ్లాట్ పోర్షన్) ఫ్లోర్ ఏరియాతో పాటు ఉన్న మరియు నాల్గవ అంతస్తులో 1422 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో ఉన్న ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు దీని సరిహద్దు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: కె. శివ ప్రసాద్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి, పడమర: సాధారణ మార్గం, ఉత్తరం: శ్రీ. జి.శ్రీనివాస రావు నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**లాట్ నెం.2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి డాక్యుమెంట్ నెం.5881/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 64 చదరపు గజాలు లేదా 53.51 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియా బేరింగ్ 1 (ఫ్లాట్/భాగం)తో ఉన్న నాల్గవ అంతస్తు యొక్క దక్షిణ భాగంలో 1970 చదరపు అడుగుల వైశాల్యంతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఉంది. తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: ఓపెన్ ఏరియా ఇన్ గ్రౌండ్, పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: శ్రీ. జె. రమేష్ కుమార్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్. (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**లాట్ నెం.3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5882/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలో 26 చదరపు గజాలు లేదా 21.74 చదరపు మీటర్లతో పాటు ఫ్లోర్ ఏరియా బేరింగ్ 2 (ఫ్లాట్ పోర్షన్) విస్తీర్ణంలో నాల్గవ అంతస్తులో 1000 చదరపు అడుగుల RCC ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు సరిహద్దులు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: జి. వెంకటేశ్వర రావు ఆస్తి, పశ్చిమం: సాధారణ మార్గం, ఉత్తరం: పి. గీతవాణి ఆస్తి మరియు కామన్ స్టెయిర్ కేస్.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి. వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**లాట్ నెం.4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.0.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట, Doc.No.5883/03 ప్రకారం 1328.13 చదరపు గజాలలో 32 చదరపు గజాలు లేదా 26.75 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లోర్ ఏరియా 5 (ఫ్లాట్ పోర్షన్) ఉన్న నాల్గవ అంతస్తు యొక్క ఉత్తర భాగంలో 952 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మరియు సరిహద్దు: తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: శ్రీ బాలాజీ పర్మినెంట్ ఫండ్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి. పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: కామన్ పాసేజ్,**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య & ఇతరుల ఆస్తి దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పడమర: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దుల్లో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**గమనిక: **ప్రాథమిక అనుమతి నిబంధనల ప్రకారం, 4వ అంతస్తులో 6344 చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్నిర్మిత ప్రాంతంతో కూడిన వాణిజ్య ఆస్తి, విభజించబడని మరియు పేర్కొనబడని 196 చదరపు గజాల భూమిని డి.నెం. 7/సి, డి.నెం. 5-87- 86/4, వెంకటేశ్వర ఎస్టేట్స్ 4వ లేన్, మెయిన్ రోడ్, లక్ష్మీపురం గుంటూరులో ఆర్ లీలా కుమారి పేరుతో నిర్దేశించబడింది. అయితే, 170 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో 5344 చదరపు అడుగుల వాణిజ్య స్థలాన్ని బ్యాంకుకు తనఖా పెట్టారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక ఫ్లాట్‌ను 26 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో తనఖా పెట్టలేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, 05 యూనిట్లతో కూడిన మొత్తం ఆస్తి (దీనిలో 04 యూనిట్లు మాత్రమే మా వద్ద తనఖా పెట్టబడ్డాయి) మొత్తం వాణిజ్య యూనిట్‌గా ఉపయోగించబడుతుంది మరియు అందువల్ల సరైన సరిహద్దును గుర్తించడం సాధ్యం కాదు.**

**1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6070/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 62 చదరపు గజాలు లేదా 51.84 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియాతో 1 (ఫ్లాట్/భాగం) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 2044 చదరపు అడుగులప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మొదలైన వాటి హక్కులు (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు దీని సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా దక్షిణం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, పడమర: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఉత్తరం: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో గుంటూరు గ్రామంలోని A.C. 5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6071/03 ద్వారా 1328.13 చదరపు గజాల లేదా 1110.38 చదరపు మీటర్లలో 50 చదరపు గజాలు లేదా 41.81 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 2 (ఫ్లాట్ పోర్షన్) దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1660 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దు: తూర్పు: దక్షిణాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఆస్తి వెస్ట్, వెస్ట్‌కు చెందినది: ఉత్తరాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: జి.వి. స్థలం. చౌదరి ఇతరులకు విక్రయించారు, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ డి.ఓ. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6072/03 ద్వారా 45 చదరపు గజాలు లేదా 1328.13 చదరపు గజాలలో 37.62 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల ఉన్న ఫ్లోర్ ఏరియాతో 3 (ఫ్లాట్/భాగం) తో పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా ఏరియాతో ఉన్న అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజీమెంట్స్ మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, దక్షిణం: కామన్ స్టెయిర్ కేస్ మరియు కామన్ కారిడార్, తూర్పు: కామన్ స్టెయిర్ కేస్ అండ్ ఓపెన్ టు స్కై, దక్షిణం: వెండికి చెందిన ఆస్తి , పశ్చిమం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, ఉత్తరం: విక్రేత యొక్క మిగిలిన ఆస్తి,**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, Ac.5.87 సెంట్లు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో ఉన్న గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ. ఆర్. రంగారావు పేరు మీద Doc.No.6073/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలోని 62 1/2 చదరపు గజాలు లేదా 52.26 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 4 (ఫ్లాట్ పోర్షన్) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 2066 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో పాటు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా ఈజ్‌మెంట్‌లు మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N)మరియు సరిహద్దు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా దక్షిణం: వెండికి చెందిన ఆస్తి, పశ్చిమాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, ఉత్తరాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

తేదీ: 29.08.2025 ప్రదేశం: సికింద్రాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# రెండు రోజులంటే ఎలా?

మొదటిపేజీ తరువాయి..

నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు-రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.


UCO BANK
( A Govt. of India Undertaking)

జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, యూకో బ్యాంక్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్. ఫోన్ నంబర్ : 040-233225 97 /98

ఆవరణ కావలెను

బ్యాంకు వారు **బంజారా హిల్స్ లేదా జూబ్లీ హిల్స్ లేదా సోమాజిగూడ ప్రాంతంలో** గ్రౌండ్ ఫ్లోర్ లేదా ఫస్ట్ ఫ్లోర్ (లిఫ్ట్ సౌకర్యంతో)లో **2400 చదరపు అడుగుల** కార్పెట్ ఏరియా ఉన్న ప్రాంగణాన్ని అద్దెకు తీసుకోవాలనుకుంటున్నారు.
ప్లగ్ అండ్ ప్లే ప్రాంగణంతో ఆక్రమించడానికి సిద్ధంగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
వివరాలను **బంజారా హిల్స్‌లోని యూకో బ్యాంక్ జోనల్ ఆఫీస్** నుండి పొందవచ్చు.
నిర్దేశించిన ఫార్మాట్‌లో సీల్డ్ కవర్‌లో దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ **06.09.2025**
**సంప్రదించాల్సిన వివరాలు: 7702399257 & 8074284215**

డిప్యూటీ జనరల్ మేనేజర్



SBI
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఏఆర్‌బి,** వర్ధమాన్ బిల్డింగ్, 2వ అంతస్తు, **సెవెన్ లవ్స్ చౌక్, శంకర్‌సేత్ రోడ్, పుణే-42. ఫోన్: 020-26446043/44, ఇమెయిల్:** sbi.10151@sbi.co.in.

చరాస్తి/ వోల్వో XC90 అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి తెలియజేయునది ఏమనగా **M/S టాల్సన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్** కి సంబంధించి **CP(IB)** నం. **199/7/HDB/2021**లో **IA** నం.**1671 ఆఫ్ 2023** విషయంలో **NCLT హైదరాబాద్ బెంచ్-I** నుండి **07.05.2024 నాటి ఆర్డర్** ద్వారా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు హైపోథెకేటెడ్/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన చరాస్తులను భౌతిక స్వాధీనం చేసుకోవడం జరిగింది. **M/S టాల్సన్ మోటార్స్** నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన **రూ. 1,06,77,848.00 (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది) 28.10.2024 నాటికి** భవిష్యత్తు వడ్డీ యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా రాబట్టుకునేందుకు వీటిని **'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' 'ఏదయితే ఉందో అది'** ప్రాతిపదికన **16.09.2025**న విక్రయించడం జరుగుతుంది. **రిజర్వ్ ధర రూ. 28,40,000/- (రూపాయలు (ఇరవై ఎనిమిది లక్షల నలభై వేలు మాత్రమే మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,84,000/- (రూపాయలు రెండు లక్షల ఎనభై నాలుగు వేలు మాత్రమే).**

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **https://www.sbi.co.in/** మరియు వెబ్‌సైట్ **https://baanknet.com**లో అందించిన లింక్‌ను చూడండి.

**పబ్లిక్ ఇ-వేలం తేదీ & సమయం 16.09.2025 మధ్యాహ్నం 12.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు ఒక్కొక్కటి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు నిబంధనతో.**

ప్రాపర్టీ ఐడి నంబర్ : SBIN10151102024002
**ఆస్తి వివరాలు :**
**వెహికిల్ క్లాస్**- మోటారు కారు, **రిజిస్ట్రేషన్ నంబర్.** TS09FH2250, **రిజిస్ట్రేషన్ తేదీ-** 20/09/2019, **తయారీ/మోడల్** - VOLVO-XC-90-D5 BSIV 1969 CC, **Mfg తేదీ** - 03/2019, **ఛాసిస్ నంబర్.** YV1LF68ACK1480602, **ఇంజిన్ నంబర్.** 2946405, **రంగు-** ఒనిక్స్ బ్లాక్, **Km**-48800 Km
**రిజర్వ్ ధర (రూ.) 28,40,000/-**
**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) 2,84,000/-**
**బిడ్ పెంపు మొత్తం (రూ.) 25,000/-**
**తనిఖీ తేదీ & సమయం : పూణే వద్ద 03.09.2025 మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల వరకు**

**విచారణ-అభయ్ సోమ్‌కువర్, మొబైల్ నెం. 8275130684**
**ప్రవీణ్ దల్వి, CCO మొబైల్ నెం. 9881110809**

ప్రదేశం: పూణే — అధీకృత అధికారి
తేదీ: 30.08.2025 — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## గుత్తా అధ్యక్షతన మండలి బీఏసీ సమావేశం

**చర్చించాల్సిన అంశాలపై ఎజెండా ఖరారు**

హైదరాబాద్,ఆగస్ట్30(సాక్ష్యం):తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఏసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.


**ఆస్తి అభివృద్ధికి బిల్డర్లను ఆహ్వానిస్తున్నాం**

సుమారు **4500 చ.గజాలు** విస్తీర్ణంలో ఉన్న, **సికింద్రాబాద్‌లోని పెరడైస్ మెట్రో స్టేషన్** సమీపంలోని ఆస్తిని అభివృద్ధి చేయడానికి **నమోదు చేయబడి, ప్రతిష్టాత్మకమైన మరియు అనుభవజ్ఞులైన బిల్డర్లను** ఆహ్వానిస్తున్నాం.
ఆసక్తి కలిగినవారు తమ **కంపెనీ ప్రొఫైల్‌ను సెప్టెంబర్ 10, 2025 లోగా** సమర్పించగలరు.
**మీ ప్రొఫైల్‌ను ఈ క్రింది ఈ మెయిల్ development. sec25@gmail.com కు పంపండి.**



ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
**రిజిష్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362 266**
**కార్పొరేట్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరెగావ్ (ఈస్ట్) ముంబై-400 063. ఎంహెచ్.**

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి 15 రోజుల వేలం అమ్మకపు నోటీసు.**

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 24.03.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ ఆమోదించిన ఆర్డర్‌లో సరిగ్గా నమోదు చేయబడిన 11.03.2024 నాటి అమల్గమేషన్ పథకం ప్రకారం, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి.

దీని ప్రకారం, **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) లోని సెక్షన్ 13(2) ప్రకారం, జారీ చేయబడిన నోటీసు ప్రకారం కింది సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీ కోసం, క్రింద పేర్కొన్న బకాయిల కోసం, కింది రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల నుండి మరిన్ని ఛార్జీలు మరియు ఖర్చులతో సహా. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన అప్పుల వసూలు కోసం కింది ఆస్తి యొక్క ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది.

**ఇ-వేలం తేదీ & సమయం : 25.09.2025, ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల మధ్య**
**కెవైసి & ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) సమర్పించడానికి చివరి తేదీ: 24.09.2025**

| క్ర. సం. | రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు | ఆస్తి /సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు మరియు స్వాధీనతా తేదీ | రిజర్వ్ ధర (రూ.లో) | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి)/ పెంపుదల విలువ) (రూ.లో) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం అమౌంట్ (రూ.లో) |
|---|---|---|---|---|---|
| 1 | **1. M/s. బికారీ సాహెబ్ డైరీ ఫారం** దాని ప్రొప్రైటర్ శ్రీ షేక్ బికారీ సాహెబ్ ద్వారా **2. శ్రీ షేక్ బికారీ సాహెబ్,** తండ్రి దరియాసాహెబ్ **3. శ్రీమతి మహబ్బీ సాహిక్** భర్త బికారీ సాహెబ్ **లోన్ A/C. నం.: ABGUNSTS000000603091** | షెడ్యూల్- A: గిఫ్ట్ డీడ్ బేరింగ్ డాక్ నం. 2602/ 2017 తేదీ 31.07.2017 కింద కవర్ చేయబడిన ఆస్తి యొక్క షెడ్యూల్. గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, వెనిగండ్ల గ్రామపంచాయతీ ప్రాంతం, వెనిగండ్ల గ్రామం, డి.నం. 308/A3, ఎక. 21.68 సెంట్లు, మరియు దానిలో 148 చ.గ.ల విస్తీర్ణం R.C.C నివాస భవనం సరిహద్దుగా: **డోర్ నం.-3.90 తూర్పు**: గల్లి బజార్, 23.00 అడుగులు, **దక్షిణం:** కాకాని వెంకటేశ్వర్లు S/O సాంబయ్య ఆస్తి, 69.09 అడుగులు, **పశ్చిమం** : పంచాయతీ బజార్, 15.00 అడుగులు, **ఉత్తరం:** జొన్నల సాంబి, రెడ్డి మరియు కొల్లిపర భాస్కరరావులకు చెందిన ఆస్తి గోడ, 70.06 అడుగులు, ఈ సరిహద్దుల్లో 148 చదరపు గజాలు లేదా 123.74 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. రోడ్డు నివాస భవనం, దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు. **షెడ్యూల్ -B**: సేల్ డీడ్ కింద కవర్ చేయబడిన ఆస్తి షెడ్యూల్ బేరింగ్ డాక్యుమెంట్ నం.3207/2017. తేదీ.16.09.2017 గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, వెనిగండ్ల గ్రామ పంచాయతీ, వెనిగండ్ల గ్రామం, డి. నం. 308/A3, 178.5 చదరపు గజాల విస్తీర్ణం మరియు దానిలో 28 చదరపు గజాల విస్తీర్ణం ఆర్.సి.సి. నివాస స్థలం భవనం సరిహద్దులుగా: **తూర్పు**: గల్లి బజార్ కొంత విస్తీర్ణం, మరియు ఉప్పల సాంబయ్యకు ఈవ్స్ స్థలం, అంటే, 7.00 అడుగులు, **దక్షిణం:** స్థలం వెండర్లకు చెందినది, 29.6 అడుగులు, **పశ్చిమం:** జొన్నల లక్ష్మి కాంతమ్మ ఈవ్స్ స్థలం, 10.00 అడుగులు, **ఉత్తరం:** విక్రేతలకు చెందిన మిగిలిన ఆస్తి 29.06 అడుగులు, ఈ సరిహద్దులలో 28 చదరపు గజాలు, లేదా 23.41 చదరపు మీటర్లు, ఇప్పటికే ఉన్న అన్ని నిర్మాణాలతో కూడిన ఆర్.సి.సి. రూఫ్ నివాస భవనం, అందువల్ల పైన పేర్కొన్న రెండు షెడ్యూల్‌లు 148 చదరపు గజాలు, లేదా 123.74 చదరపు మీటర్లు, +28 చదరపు గజాలు, లేదా 23.41 చదరపు మీటర్లు, = మొత్తం 176 చదరపు మీటర్లుబీ ఆర్.సి.సి. రూఫ్ నివాస భవనం మాత్రమే | రూ. 17,00,000 (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే) | రూ. 1,70,000 (రూపాయలు ఒక లక్షా డెబ్బై వేలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 17.09.2024 & రూ.20,18,406/- (రూపాయలు ఇరవై లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ఆరు మాత్రమే) 17.09.2024 నాటికి |
| 2 | **1. M/s. సింగ్ హోటల్,** దాని ప్రొప్రైటర్ కొల్లి దుర్గా ఇందు లత ద్వారా **2. కొల్లి దుర్గా ఇందు లత,** భర్త శ్రీనివాసరావు **3. శ్రీనివాసరావు కొల్లి,** తండ్రి సూర్యనారాయణ కొల్లి **లోన్ A/C. నం. ABVJWSTS000000614335** | కొప్పుల వెలమపేట, నూజివీడు, నూజివీడు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నూజివీడు మండలం, నూజివీడు సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా (పాతది) ఏలూరు. జిల్లా (కొత్తది) ఆర్.ఎస్. నం. 417/1 మరియు 412/1 నూజివీడు బేరింగ్ ప్లాట్ నెం. 64లో ఎల్.పి. నెం. 57/1998 బేరింగ్ డోర్ నెం. 23-24/11/2లో ఉన్నాయి, అసిస్టెంట్ నెం. 1071012314, 23వ బ్లాక్, 248 చదరపు గజాల విస్తీర్ణం లేదా 207.36 చదరపు మీటర్ల నివాస స్థలం ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు నివాస భవనంతో కలిపి దీనిలో అన్ని హక్కులూ **తూర్పు**: 30 అడుగుల రోడ్డు వెడల్పు, **దక్షిణం:** ప్లాట్ నెం. 65, **పడమర:** ప్లాట్ నెం. 56 **ఉత్తరం:** ప్లాట్ నెం. 63 | రూ. 85,25,500/- (రూపాయలు ఎనభై ఐదు వేల ఇరవై ఐదు వేల ఐదు వందలు మాత్రమే) | రూ. 8,52,550 (రూపాయలు ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఐదు వందల యాభై మాత్రమే) రూ. 25,000/- (ఇరవై ఐదు వేలు మాత్రమే | 13.12.2024 & రూ. 95,16,088.52 (రూపాయలు తొంభై ఐదు వేల పదహారు వేల ఎనభై ఎనిమిది మరియు యాభై రెండు పైసలు మాత్రమే)10.12.2024 నాటికి |

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** / సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి అంటే **https://abfl.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx** లేదా **https://BidDeal.in**

సంప్రదింపు నంబర్లు: **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్,** అధీకృత అధికారి - **1) శ్రీ అపూర్వ థామస్ దంతి - apoorva.danthi@adityabirlacapital.com, M. No. 9930909725** మీరు సమీప బ్రాంచ్‌ను కూడా సందర్శించవచ్చు లేదా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌ను సంప్రదించవచ్చు **2) శ్రీ జహిరుల్ లస్కర్ : (Jahirul.Laskar@adityabirlacapital.com) M. No. +91 97060 03075, 3) పర్నీత్ సింగ్** :(parneet.singh@adityabirlacapital.com) **M. No. +91 97200 29337, 4) శ్రీ రాజేష్ విర్కార్ M. No. 73979 30202. 5) శ్రీ శ్రీకాంత్ : srikanth.s@adityabirlacapital.com - M. No. 98840 02027**

సం/-
**ప్రదేశం: గుంటూరు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్** — **అధీకృత అధికారి**
**తేదీ: 31.08.2025** — **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**

# కాంగ్రెస్ కు రైతు గోస తప్పక తాకుతుంది

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.. చెన్నారావుపేటలో బీఆర్ఎస్ ఆద్వర్యంలో ధర్నా

నర్సంపేట , ఆగష్టు 30( సాక్ష్యం న్యూస్ ): యూరియా అదునుకు అందక రైతు పడుతున్న ఇక్కట్లను చూస్తూ పట్టించుకోని కాంగ్రెస్ నాయకులకు రైతు గోస తాకుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యాతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు పంటలకు సరైన సమయంలో అందించవలసిన ఎరువులు దొరకక, రైతులు క్యూ లైన్ లలో కుటుంబాలతో సహా నిలబడుతున్నారు. ఇవేమి కాంగ్రెస్ ప్రభుత్వాలకు నాయకులకు కనిపించడంలేదని విమర్శించారు. పత్తి పంటకు , ప్యాడీ , మొక్కజొన్న పంటకు సకాలంలో యూరియా వాడాలి ఎదుగుదల ఉంటది, అదను దాడిన తర్వాత యూరియాకు ఉపయోగం లేదు. పంట దెబ్బతింటుందని రైతులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేశారు ,40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రూ2 లక్షలకు పైబడి బాకీ ఉన్నా రైతులు బ్యాంకులలో పుస్తెలు కూదవ పెట్టి అప్పును కట్టాల్సిన దుస్థితికి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆ రైతులకు 2 లక్షల రుణమాఫీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికి సన్నవడ్లకు క్వింటాకు రూ 500 బోనస్ రైతులకు అందలేదు కాని వడ్లు అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు మాత్రం కమిషన్ జేబులో వేసుకుని పత్తా లేకుండా పోయారని విమర్శించారు. చెన్నారావుపేట మండలంలోని 2 వేల 3 వందల 11 మంది రైతులకు రూ 5 కోట్ల 96 లక్షల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో 28 వేల 500 మంది రైతులకు 29 కోట్ల 50 లక్షల రూపాయలు సన్నవడ్లకు బోనస్ డబ్బులు బాకీ ఉన్నారు. యూరియా కు దిక్కులేదు , యూరియా గురించి సమీక్షించే నాధుడే లేదు, రైతుల పట్ల అవగాహన ఉన్నవాడు ప్రజా ప్రతినిధి కాలేదు, దున్నపోతు మీద వర్షం పడినట్టు గెలిచిన ఎమ్మెల్యే కానీ , జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రులు గాని, ముఖ్యమంత్రి గానీ ఒక్కరు కూడా రైతుల పక్షాన ఆలోచి%శీ%చే పరిస్థితి లేదని విమర్శించారు. బాలు నాయక్ గిరిజన బిడ్డ పర్వతగిరి మండలం తండాలో తన పంటను తీసేసుకునే దుస్తికి వచ్చింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులు, సిగ్గుపడాలన్నారు. రాష్ట్రంలో రైతులకు 1266 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 258 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 66 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు ఈ బాకీ వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. వెంటనే రైతు సమస్యలను నెరవేర్చి సమీక్ష నిర్వహించి ఎక్కడైతే యూరియా కొరత ఉందో అక్కడికి వెంటనే యురియా సరఫరా ప్రారంభించాలన్నారు. రుణమాఫీ సంపూర్ణంగా పూర్తి చేయాలని, రూ500 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు ,రైతులు పాల్గొన్నారు.






# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..

### అన్నం పరబ్రహ్మ స్వరూపం

### చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్ ఆగస్టు 30 (సాక్ష్యం): అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు.





శనివారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన బత్తుల లక్ష్మయ్య – వరలక్ష్మీ దంపతులు,బత్తుల విప్లవ్ గౌడ్ – వాణి దంపతులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పై యాదగిరి గౌడ సంఘం నాయకులు ఇంతకీ మీ అంజయ్య గౌడ్ బత్తుల శ్రీశైలం గౌడ్ సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, ఉష్కాగుల రమేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్, సంధదగళ్ల సతీష్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, ఉడుగు నరసింహ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్, తొర్పునూరు రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి గౌడ్, మామిడి శివ, చెవగోని మహేష్ గౌడ్, కల్లెం నాగరాజు గౌడ్ అధిక సంఖ్యలో గౌడ కుల బాంధవులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### వేలంలో లడ్డు దక్కించుకున్న ముస్లిం మతసామరస్యానికి నిదర్శనం

చిట్యాల, ఆగస్టు 30(సాక్ష్యం): మతసామరస్యానికి నిదర్శనంగా చిట్యాల లో గణేష్ లడ్డూను ఒక ముస్లిం దక్కించుకున్నారు. చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన





ఎనిమిదవ తరగతి విద్యార్థి సోను సోయల్ తండ్రి షేక్ అజీముద్దీన్ వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అజీముద్దీన్ మాట్లాడుతూ... గణపతి లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మతాలకు అతీతంగా స్నేహభావంతో ఒకరికొకరు పండుగల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని, అలాంటి సబ్బుద్ధిని వినాయకుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచి వేలం లో పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్న షేక్ అజీముద్దీన్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధితో దేశం అభివృద్ధి సాధ్యం

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని తెలియజేసారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెడుతుందన్నారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి, ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి నేనెప్పుడూ ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# గిరిజనుల మధ్యన చిచ్చు పెడుతున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

సికింద్రాబాద్, ఆగస్టు 30 (సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు. దివంగత నేత ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976లో పార్లమెంట్ చట్టం ద్వారా గిరిజన జాబితాలో చేర్చారని, ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే సంప్రదాయం, ఒకే జీవన విధానం ఉన్న తెగను ఒకే కేటగిరిలో చేర్చాలని 108/1976 పార్లమెంటు చట్టం ద్వారా రాష్ట్రపతి గెజిట్ ద్వారా లంబాడి(బంజారా, సుగాలీ)లను గిరిజన జాబితాలో చేర్చడం జరిగిందని గుర్తు చేశారు, వాస్తవాలు తెలవకుండా కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని వాటిని వెంటనే మానుకోవాలని శరత్ నాయక్ తెలిపారు,రాజకీయ లబ్ధి కొరకు సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పందించాలని వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు పంపించిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం లంబాడి(బంజారా) కు సానుకూలంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.



# లాలాగూడ లోని సెంట్రల్ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన డైరెక్టర్ జనరల్, ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్

సికింద్రాబాద్, ఆగస్టు 30(సాక్ష్యం): రైల్వే బోర్డు, ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్ (ఐఆర్‌హెచ్ఎస్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జగదీష్ చంద్ర శనివారం సికింద్రాబాద్ లాలా గూడ లోని సెంట్రల్ రైల్వే హాస్పిటల్‌లో నూతన సౌకర్యాలను తనిఖీ చేసి ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలా రాజారాం,లాలా గూడ సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్, సీనియర్ వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ జగదీష్ చంద్ర అధునాతన 2డి ఎకో మెషినరీ, ఆక్సిజన్ ప్లాంట్ మ్యాని ఫోల్డ్ రూమ్, పునరుద్ధరించిన ఫిజియోథెరపీ రూమ్ మరియు డెడికేటెడ్ కార్పొరేట్ బిల్లింగ్ సెక్షన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇది ప్రస్తుతం సర్వీసులోనున్న, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. కొత్త ఓ.పి.డి బ్లాక్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో పునరుద్ధరించబడిన ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవం రైల్వే లబ్ధిదారులకు వివిధ వ్యాధులకు సంబంధించిన ఆధునిక మరియు మెరుగైన ఫిజియోథెరపీ సేవలను అందించడంలో సహాయపడుతుంది. డాక్టర్ జగదీష్ చంద్ర వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, సేవలందిస్తున్న ,పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే సౌకర్యాలను అభివృద్ధి చేసినందుకు వైద్య శాఖను ప్రశంసించారు. ఈ అధునాతన రోగనిర్ధారణ సౌకర్యాలు మరియు సేవలు చాలా ఉపయోగకరంగా మరియు సౌకర్యవంతంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రాణాలను రక్షించే వైద్య అవసరాన్ని తీర్చే ఆసుపత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంట్‌ను అభివృద్ధి చేసేందుకు తీసుకున్న చొరవకు వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.



# వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద వృద్ధులు, దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నాచారంలో బీజేపీ నాయకుల నిరసన

సికింద్రాబాద్, ఆగస్టు 30(సాక్ష్యం): నాచారం డివిజన్ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధి బీహార్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దివంగత వారి మాతృమూర్తి పై అనుచిత వాక్యలు చేసినందుకు నిరసన గా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, అనిత రెడ్డి మల్లప్రకాష్, రవికాంత్,రాజి రెడ్డి,దయ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్త, వరలక్ష్మి, జ్యోతి రెడ్డి, భాస్కర్ వెంకటేశ్వర్లు, వెంకటేష్, కృష్ణ గౌడ్, శేఖర్, కౌశిక్, శ్రీమూర్తి నాగరాజు,, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం

– భక్తి భావాలు ప్రతిఒక్కరు అలవర్చుకోవాలి
– అప్పుడే శాంతి ప్రశాంతత ఉంటుంది – జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరోఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పోలీస్ కవాతు మైదానము నందు ఏర్పాటు చేసిన పోలీస్ సురక్షా గణపతి వద్ద శనివారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పండుగను సామరస్యంగా అందరూ కలసి శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. సమాజంలో శ్రేయస్సు సౌభ్రాతృత్వం నెలకొనేలా భక్తి సేవా కార్యక్రమాలు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం. ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. డిసి ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి. ఏవో రుక్మిణి బాయ్. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్. ఉమెన్ పిఎస్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి. ఆర్ ఐ లు కృష్ణయ్య. రవి. నాగేష్. ఆర్ఎస్ ఐలు డిపిఓ సిబ్బంది పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్‌లు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** జిల్లా వ్యాప్తంగా 2447 గణపతి విగ్రహాల ప్రతిష్టాపన అత్యధికంగా ఉన్నందున మహబూబ్ నగర్ రూరల్ పిఎస్ పరిధిలో 300 అత్యల్పంగా మిడ్జిల్ పిఎస్ పరిధిలో 88 రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అలాగే అన్ని వినాయక మండపాల జియో-ట్యాగింగ్ పూర్తి నిమజ్జన రూట్‌మ్యాప్ లో సీసీ కెమెరాల పర్యవేక్షణ 24 గంటలు కంట్రోల్ సెంటర్ మానిటరింగ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య విజయవంతంగా జరగడానికి అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రతీ వినాయక మండపాన్ని జియో ట్యాగ్ చేయడం జరిగిందని. నిమజ్జన రూట్ మ్యాప్ మొత్తాన్ని సీసీ కెమెరాల నిఘాలో ఉంచినట్లు తెలిపారు. ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేసి. స్థానిక పోలీస్ లు ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. అలాగే జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 గంటల సీసీటీవీ పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు అపోహలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక బృందం నిఘా పెంచిందని అసత్య ప్రచారాలు చేసే వారిపైనా వాట్సాప్ గ్రూప్ యజమానులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెరువులు. వాగులు. వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో నిమజ్జన సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు. కమిటీ సభ్యులు. స్థానిక ప్రజలు పోలీస్ ల సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రజలందరూ కలిసికట్టుగా ఉత్సవాలు జరుపుకుంటూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

## యూరియా కోసం కుదేల్ అవుతున్న అన్నదాతలు





**దేవరకద్ర ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో యూరియా దొరకక అన్నదాతలు కుదేల్ పడుతున్నారు. గత 15 రోజుల నుంచి అన్నదాతలు యూరియా లేక అనేక అవస్థలు పడ్డారు. గతంలో ఎన్ని లేనివిధంగా ఈసారి యూరియా పిండి కోసం ఎరువుల షాప్ వద్ద పడి కాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందని రైతులు అంటున్నారు. ఈసారి యూరియా కొరత చాలా తీవ్రంగా ఉన్నది అని రైతులను అంటున్నారు. ప్రతి రైతుకు ఒక బస్తా రెండు బస్తాలు ఈరోజు దొరికేది చాలా కష్టం ఉన్నదని రైతులు అంటున్నారు. యూరియా కోసం పనులు అని వదిలిపెట్టి తెల్లవారుజాము నుంచి షాపుల వద్ద పడి కాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందని రైతుల అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకొని రైతుల కష్టాలు అర్థం చేసుకొని వెంటనే యూరియా పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. యూరియా కొరత ఉన్నా కూడా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులుగాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని యూరియా పంపిణీ విషయంలోప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని రైతులు ఆరోపిస్తున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ పనులు వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులన్నిటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూం గృహాల ప్రారంభోత్సవం సెప్టెంబర్ మొదటి వారంలోనే ఉండటంతో, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం గృహాల్లో తాగునీటి సరఫర, డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇంకా విద్యుత్ కనెక్షన్లు పూర్తికాలేదని గుర్తుచేస్తూ,ఆలస్యం చేయకుండా తక్షణం పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మిగిలి ఉన్న పెయింటింగ్ పనులను వేగవంతంగా ఆలస్యం చేయకుండా పూర్తిచేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య,పచ్చదనం పనులను చేపట్టి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలని మున్సిపల్ శాఖను ఆదేశించారు. ప్రారంభోత్సవం సమయానికి సమస్యలేమీ లేకుండా సౌకర్యవంతమైన గృహాలను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, విద్యుత్ శాఖ ఎస్.ఈ.శ్రీనివాస్ రెడ్డి,ఈ.ఈ. (పి.ఆర్) దామోదర్, విద్యుత్ శాఖ డి.ఈ.తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, మిషన్ భగీరథ ఇంట్రా డి.ఈ పరమేశ్వరి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా రోడ్డు ఏర్పాటు



**దేవరకద్ర ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** నియోజవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రం నుంచి పుట్టపల్లి రైల్వే గేట్ మీద వెళ్లే రహదారి అద్వాన స్థితిలో ఉండడంవల్ల స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారము మండల కాంగ్రెస్ నాయకులు తాత్కాలికంగా రోడ్డు వేయడం జరిగింది. ప్రజలకు వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఈ రోడ్డు వేయడం జరిగిందని నాయకులుతెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కేశవులు కొండన్న నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచువాడ పాఠశాలకు టీచర్ల కొరతపై స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**చెంచువాడ ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** చెంచువాడ పాఠశాలకు డిప్యూటేషన్ పై ఇద్దరు టీచర్లు రాక ఎమ్మెల్యే మేఘారెడ్డికి, ఎంఈఓ జయరాములకు ప్రత్యేక అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, పాఠశాల టీచర్లు విద్యార్థులుత్వరలోనే తరగత గదులకు ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో చెంచువాడ ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో గతంలో 40 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లు ఉన్నారు ప్రస్తుతం 93 మంది విద్యార్థులు ఉండడంతో టీచర్లు కావాలని పాఠశాల ఉపాధ్యాయుడు చిన్న రాములు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి పోగా తక్షణమే ఎంఈఓ జయరామ్ మాట్లాడి డిప్యూటేషన్ పై శనివారం ఇద్దరు టీచర్లను నియమించారు. పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శనివారం కాంగ్రెస్ నాయకులు పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ చెంచువాడ పాఠశాల గురించి చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంఈఓ జయరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాం, స్కూల్ టీచర్ చిన్న రాములు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, డైరెక్టర్ రాములు, శివ సాయి, పట్టణ ఉపాధ్యక్షుడు రజాక్ నరసింహ, రణధీర్ రెడ్డి, 4 వ వార్డ్ యువనాయకులు శివకుమార్ కటికల వినోదు, మిర్చి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలి

– జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
– జిల్లా కలెక్టర్‌కు టిడబ్ల్యూ జేఎఫ్ వినతి



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంతోపాటు కొల్లాపూర్ పట్టణంలో జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటి కొండ కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని కేటాయించాలని, అంతవరకు ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న భవనాన్నీ కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ప్రెస్ క్లబ్ అంశంపై చర్చించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రం, కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు జలకం మద్దిలేటి, కార్యదర్శి కురుమయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బాదం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించుటకు ఉపాధ్యాయులకు చేయాలి



**దేవరకద్ర ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలను చేర్పించుటకు తల్లిదండ్రులు నిరంతరంగా కృషి చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి కోరారు. శనివారం మండల పరిధిలోని బలుసుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద ఈ సి సి ఈ పిల్లల అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు కూడా చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించుటకు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గీత, అంగన్వాడి ఉపాధ్యాయులు లక్ష్మి, అంజమ్మ, ఆంజనేయులు వడ్డే ఆంజనేయులు, వెంకటేష్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగికి సహజం

– అబ్దుల్ ఘని వనపర్తి జిల్లా విద్యాధికారి



**వనపర్తి జిల్లా ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** పాత పల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సురేష్ గుప్త గారిని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని సురేష్ గుప్తా సార్ విధులు అంకితభావంతో నిర్వహించారని, ఉపాధ్యాయులందరూ సురేష్ గుప్తా గారిని ఆదర్శంగా తీసుకొని, అతడి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల విద్యాధికారి ఎస్ జయరాములు , వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య పిఆర్టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ , రాష్ట్ర కార్యదర్శి దయానంద్ పెబ్బేరు మండల అధ్యక్షులు చిన్న రాములు పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్ ఉపాధ్యాయులు పాషా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్‌లో తొలగిన విద్యుత్ తీగల అడ్డంకులు: పీఎసీఎస్ చైర్మన్ నర్సిములు

ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
తెలిపిన మద్దూరు మండల ప్రజలు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పరిధి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా విద్యుత్ స్తంభాల తీగలు గజిబిజిగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రతి ఏడు గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఊరేగింపులో విద్యుత్ తీగలు గజిబిజితో నిర్వాహకులు ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఈ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు సుమారు 50 సంవత్సరాల పై మాటే అని అన్నారు. ఈ విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ఎ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున ప్రత్యేక చొరవతో మద్దూరు విద్యుత్ శాఖ పాత స్తంభాలు తప్పించేందుకు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి చొరవతో స్థానిక విద్యుత్ శాఖ అధికారుల అభిప్రాయం మేరకు పనులు ప్రారంభించారు. మున్సిపాలిటీపట్టణ పరిధిలో 48 పాత స్థంబాలు తొలగించి కొత్త స్తంభాలు పాతడానికి విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు వ్యాపారస్తులు నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. మద్దూర్ మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దూరు మండల ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## భక్తితో మట్టి గణపతి పూజలు



**దేవరకద్ర ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** వినాయక చవితి సందర్భంగా నాల్గవ రోజు అయిన శనివారం భక్తులు భక్తితో మట్టి వినాయకుడికి పూజ చేస్తున్నారు. స్వామివారికి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మట్టి గణపతి మహిళలు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. స్వామి వారికి ప్రతిరోజు పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత నేవిద్యాలు సమర్పించడం జరుగుతున్నది. అలాగే మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మహిళలు సభ్యులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి హోమం..అన్నదాన కార్యక్రమం



**మహబూబ్ నగర్ బ్యూరోఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని లింగాయపల్లి గ్రామంలో శనివారం నాడు గణపతి హోమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ హోమాన్ని గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ హోమగుండంలో పాల్గొన్నవారు దోమ పద్మమ్మ. చెన్నయ్య. పిట్ల భారతమ్మ లక్ష్మయ్య. దోమ వర్షిత. వెంకటయ్య. శిరీష పాండు. దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హోమం అనంతరం బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం

– జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు
– ఏ ఎస్సై నుండీ ఎస్ఐగా పదోన్నతి పొందిన అధికారికి అభినందన



**గద్వాల ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఏ.ఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన వి.వెంకటేశ్వర్ రెడ్డిను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

**ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా**

**అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం**

**పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు**

కుప్పం,ఆగస్ట్30(సాక్ష్యం): రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి



హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

**పరమసముద్రం వద్ద బాబు జలహారతి.. నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం**

చిత్తూరు,ఆగస్ట్30(సాక్ష్యం): సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం నెలకొంది. కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు- భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు-, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ-ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.







# జస్టిస్ట సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

**ఆయన గెలుపు అవసరముందని వెల్లడి.. ఐదు వామపక్షాల విజ్ఞప్తి**

న్యూఢిల్లీ,ఆగస్ట్30(సాక్ష్యం): ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి



దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

## తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

**సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్**

అనకాపల్లి,ఆగస్ట్30(సాక్ష్యం): తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

**అభినందించిన డిప్యూటి సిఎం పవన్**

విశాఖపట్నం,ఆగస్ట్30(సాక్ష్యం): దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ-20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు.

తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ- సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

## ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

**నిత్యం ముళ్ల ప్రయాణం నాది**
**ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం**
**హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు**

నెల్లూరు,ఆగస్ట్30(సాక్ష్యం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు- రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి..వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

## మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

**మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి**
**శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ,ఆగస్ట్30(సాక్ష్యం): ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి- ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజన్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.

## మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

న్యూఢిల్లీ,ఆగస్ట్30(సాక్ష్యం): దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు- రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు- ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు- మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు- కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు- రూ.131 వద్ద విక్రయాలు జరగుతున్నాయి.

## కోటంరెడ్డి హత్యకు కుట్ర

నెల్లూరు,ఆగస్ట్30(సాక్ష్యం): ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు- సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు.

## విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

### – కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి



**కోదాడ ఆగస్టు 28 (సాక్ష్యం)** విద్యార్థులు మొక్కలు నాటడం తో పాటు వాటిని సంరక్షించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. శనివారం శ్రీ స్కూల్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు వృక్షాలే ప్రదానం అన్నారు. భవిష్యత్ తరాల కు మంచి వాతావరణం మొక్కల ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. కాలుష్య నివారణ కు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజు కు మొక్కలు నాటాలన్నారు. మొక్కలే బహుమతులు గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ చిలక రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మంత్రివర్గ విస్తరణలో

## ఉత్తమ్ పద్మావతికి స్థానం కల్పించాలి

### – ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటనారాయణ



**కోదాడ ఆగస్టు 30 (సాక్ష్యం)** రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేలలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒకరు. అలాంటి ఎమ్మెల్యేకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి త్వరలో అత్యున్నత పదవి చేపడతారని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి పనుల్లో వేగవంతం, మరమ్మత్తుల్లో రాజీపడని గుణం, ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పద్మావతి రెడ్డికి మంత్రి పదవి బాధ్యతలు చేపడితే రాష్ట్ర అభివృద్ధితోపాటు, కోదాడను మరింత సుందరీకరంగా తీర్చిదిద్దుతారని అన్నారు. రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి చెందిన పట్టణాల్లో కోదాడ రూపురేఖలు మారుస్తారని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## వినాయక చవితి అన్నదానానికి బియ్యం అందజేత



**చిట్యాల ఆగస్టు 30(సాక్ష్యం)** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని 1వ వార్డులో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద ఏర్పాటు చేయనున్న అన్నదానం కార్యక్రమానికి శనివారం నాడు బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో కుల మత వర్గ భేదాలు లేకుండా ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని పాల్గొనడం ఆనందంగా ఉ ందని ఉత్సవాలలో తన వంతుగా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు మహమ్మద్ జాహెద్, మహమ్మద్ ఆసీఫ్, పాకాల చంద్రయ్య, పాకాల నర్సింహ, కొత్త స్వామి, బొమ్మగోని వెంకన్న, లోడే రామకృష్ణ, మామిడి స్వామి, బొమ్మగోని హరికృష్ణ, మణికంఠ, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**చిట్యాల ఆగస్ట్ 30(సాక్ష్యం)** చిట్యాల మండలం నేరడ గ్రామంలో రోడ్డుకు అడ్డంగా తీసిన ఉదయం సముద్రం కాల్వపై ఎలాంటి బ్రిడ్జి నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు. శనివారం నాడు ఆయన నేరడ గ్రామంలో ఉదయ సముద్రం కాలువలను పరిశీలించి మాట్లాడుతూ నేరడ గ్రామం నుండి గాజిరెడ్డి పల్లె మీదు గా జాతీయ రహదారికి వెళ్లే దారి మధ్యలో కాలువ తీయడంతో ప్రయాణికులు జాతీయ రహదారి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ పై బ్రిడ్జి ఏర్పాటు చేసి సులభతరంగా జాతీయ రహదారిపై చేరుకున్న విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కాలువల ద్వారా గ్రామంలో చౌటకుంట బంధం కుంటలను నింపి భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఉ పయోగపడే విధంగా పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందగట్ల గణేష్ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య సిలివేరు%స్త్ర%వృక్షం కల్లూరి స్వామి కల్లూరి లక్ష్మయ్య చెనోజు పాండు తదితరులు పాల్గొన్నారు

### వాసవి క్లబ్ సభ్యునికి ప్రథమ వివాహ

## వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్



**కోదాడ ఆగస్టు 30 (సాక్ష్యం)** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుని కుమారుడు వాసవి క్లబ్ సభ్యులు సేకు సాయిరాం రమ్య దంపతుల ప్రథమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం కోదాడ లోని వారి స్వగృహం లో ఫ్రూట్ కట్ చేపించి శభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ కేక్ వద్దు ఫ్రూట్ ముద్దు అని వాసవి క్లబ్ వారు ఫ్రూట్ కటింగ్ చేపించటం అభినందనీయం అని సాయిరాం దంపతులకు వివాహ వార్షికోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు సెక్రటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్ డిపిఒ లు ఇమ్మడి సతీష్ బాబు, బందారు శ్రీనివాసరావు, ఉ పాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్ రావు, కుటుంబ సభ్యులు సేకు వెంకటేశ్వర్లు, వరలక్ష్మీ, అమిరిశెట్టి రమేష్ లత దంపతులు, సంయుక్త రాణి, విశ్రాంత డి ఈ వో ఎ.హనుమారెడ్డి, రిటైర్డ్ యంఈవో అమృతా రెడ్డి, నాగేశ్వర రావు పాల్గొన్నారు

## వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**చిట్యాల ఆగస్టు 30(సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మగూడెం లో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలలో శనివారం నాడు కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల ఈశ్వరయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు,జగినీ బిక్షం రెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, జిట్టా చంద్రకాంత్, ఉత్సవ కమిటీ సభ్యులు శంకర్, కృష్ణ, భాను, శంకర్, మల్లేష్, నరసింహ, శ్రీకాంత్, ధ్రువ కుమార్, గణేష్, ప్రశాంత్, శివ, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ రాములు నాయక్ మృతి బాధాకరం

### - దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ: ఆగస్టు 30 (సాక్ష్యం)** దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ ఎన్.రాములు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించి,గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ పట్టణంలోని వారి ఆసుపత్రిలో రాములు నాయక్ . భౌ తిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

## గుడిబండ యువకులకు ఘన సన్మానం





**కోదాడ ఆగస్టు 30( సాక్ష్యం)** మెగాస్టార్ చిరంజీవి బర్త్డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన స్టేట్ లెవెల్ పాటల పోటీలలో మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన సోమపంగు జీవన్ స్టేట్ సెకండ్, కొండలు జిల్లా సెకండ్ ప్రైజ్ సాధించి సత్తా చాటారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి రమాదేవి, తూమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు,నరోత్తమ్ రెడ్డి, కుక్కడుపు, సైదులు, పులి తిరుపతి బాబు, నాగశేష్, దాసయ్య,పులి నాగరాజు, వీరానాగు, సతీష్, కేసుబాబు, రమేష్, బాబు, శ్రీను, రవీందర్, ప్రవీణ్,తిరుపయ్య, వెంకటేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### యర్రవరం పిఎసిఎస్

## సీఈఓగా బాధ్యతలు చేపట్టిన మౌలాలి



**కోదాడ ఆగస్టు 30 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో పిఎసిఎస్ సీఈవోగా మౌలాలి అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ సమక్షంలో పదవి బాధ్యతలు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సీఈవో మౌలాలిని పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, , వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి,ఆడిటర్ అంబేద్కర్, డైరెక్టర్లు, మాజీ సీఈవో హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సోషల్

## మీడియా కో-ఆర్డినేటర్‌గా రోషన్ గైక్వాడ్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ నగరానికి చెందిన రోషన్ గైక్వాడ్ వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమిస్తూ నేషనల్ హెడ్ ఐవైసీ సోషల్ మీడియా మంజు జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రోషన్ గైక్వాడ్ యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జిగా పని చేశారు. 2023 శాసన సభ మరియు 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపునకు తనవంతు పాత్ర పోషించి ఎమ్మెల్యే , ఎం.పి గెలుపునకు సహకారం అందించారు. తన సేవలను పార్టీ గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన నేషనల్ హెడ్ ఐవైసీ సోషల్ మీడియా మంజు జైన్ కి , నాకు ఈ పదవి రావడానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, పిసిసి సభ్యులు బత్తినీ శ్రీనివాస్ రావు కి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు కి, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం





చిట్యాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారము సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు గ్రామపంచాయతీ వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిద జాబితా పై మండల స్థాయిలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి సిపిఎం,సిపిఐఎం,బీఎస్పీ, నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ లో షెడ్యూల్ వివరాలు వివరిస్తూ గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను గ్రామపంచాయతీ వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉ న్నచో తెలుపవలసిందిగా కోరినారు ఈ సమావేశంలో ఎంపీ ఓ సత్యనారాయణ,వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, బిజెపి నాయకులు పొట్లపల్లి నరసింహ గౌడ్, సిపిఎం నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట నగేష్,సిపిఐ నాయకులు షరీఫ్,బిఎస్పి నాయకులు గ్యార మారయ్య కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ అనేది

## ముగింపు కాదు కొత్త జీవిత ఆరంభం







**కోదాడ ఆగస్టు 30 (సాక్ష్యం)** పదవీ విరమణ అనేది ముగింపు కాదు కొత్త జీవిత ఆరంభం అని అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, ఛైర్మెన్ నలజాల శ్రీనివాసరావు లు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని యర్రారం పీఏసిఎస్ సీఈఓ హుస్సేన్ పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొనీ మాట్లాడారు. ఎర్రవరం సొసైటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు. ఎవరైనా కచ్చితంగా పదవి విరమణ చేయక తప్పదని వారు అన్నారు. అనంతరం డైరెక్టర్లు, అధికారులు శాలువాలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. నూతన సీఈవోగా మౌలాలి బాధ్యతలు స్వీకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ అంబేద్కర్, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, లాయర్ వెంకటేశ్వర్ల , డైరెక్టర్ లు యడ్లపల్లీ వెంకటేశ్వర్లు, రాధినేని శ్రీనువాస్, సుదర్శన్, బానోతు నాగరాజు, వి సైదా, జి రవి, రవీందర్ రెడ్డి, ఆశీర్వాదం, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులు బాగుంటేనే ప్రజలు బాగుంటారు

### – కార్మికులకు వైద్య పరీక్షలు చేయడం అభినందనీయం

### – ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ ఆగస్టు 30 ( సాక్ష్యం)** పురపాలక సంఘం పారిశుద్ధ కార్మికులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి శ్రీ ఆర్ కె హాస్పిటల్, కామినేని హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ ప్రజలను కంటికి రెప్పల కాపాడుతూ పట్టణాన్ని శు భ్రపరచడంలో ముఖ్యపాత్ర పోషించి వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం మొట్టమొదటిసారిగా చూస్తున్నానన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంను నిర్వహించిన డాక్టర్ల బృందం ను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల తహసిల్దార్ వీరాబాయి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఆర్ పీ లు, నాయకులు పాల్గొన్నారు.

### బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

## రామచందర్ రావుని కలిసిన జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారిని బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల హైదరాబాద్ లో కలిశారు. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ ,మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నీవంతు కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గెలిచి భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని అశోక సాదుల కు విజ్ఞప్తి చేశారు.

### కానాజిగూడ కల్వర్టు వంతెన పనులను

## పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**అల్వాల్ సర్కిల్ ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం 135 డివిజన్ లోని సుమారు రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన రెండు జాతీయ రహదారులను కలిపే కానాజీ గూడా లోని లింకు రోడ్డులో నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు. కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జి కృష్ణ గౌడ్, బి ఎన్ రమేష్, కేబుల్ శేఖర్, కిట్టు, శివ, నరేష్, మధుసూదన్ గౌడ్, సల్పర్, సుదీష్, శ్రీనివాస్ గౌడ్, భవిత, శశికళ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని
## గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి డివిజన్‌లోని పలు గణేష్ మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గణనాథుని ఆశీస్సులు పొందుతూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెఎసి వెంకన్న, జీకే హనుమంతురావు, హేమంత్ పటేల్, అరుణ్ రావు ఇతర పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతలోని ఉత్సాహాన్ని అభినందిస్తూ, అందరి సమష్టి సహకారంతో సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

## కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అసెంబ్లీ లోని కార్యాలయంలో కలసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ళకు అవసరమైన నిధులు కేటాయించి పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు మేలు జరిగేలా చూడాలని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదప్రజల సొంతింటి కలను సాకారం చేయాలని, మారేడ్ పల్లి లోని న్యూ క్లబ్ స్థలం అద్దె ప్రాతిపదికన (లీజ్ హోల్డ్)ఉన్నందున దానిని ఫ్రీ హోల్డ్ చేయమని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని , నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని చెప్పారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.

### గణపతి శోభాయాత్రలో డీజేలకు
## అనుమతులు లేవు బ్యాండ్ మేళాలకే ప్రాధాన్యత

– దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు



**ఆగస్టు 30 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎస్సై పిల్లలు రాజు లు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఐకమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు. ఉత్సవాల నిర్వహణతో పాటు నిమజ్జనం రోజు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిమజ్జనం రోజు మద్యపానం సేవించకుండా భక్తి భావంతో భజనలతో శోభాయాత్ర నిర్వహించాలని ఆ విధంగా చేస్తేనే నవరాత్రి పూజ ఫలం దక్కుతుందని అన్నారు. శోభాయాత్రలో డీజే లకు అనుమతి లేదని బ్యాండ్ మేళాలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఏదైనా ప్రమాదాలు గానీ అపశృతులు గాని సంభవిస్తే నిర్వాహకులదే బాధ్యతని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పర్మి విజయ విద్యుత్ ఏఈ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

– సీపీఎం గ్రామ కార్యదర్శి తాదూరి వీరెంకులు డిమాండ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలనూ పరిష్కరించాలని, గ్రామంలోని ఐదో వార్డులో డ్రైనేజీ సైడ్ కాళ్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని తెలియజేశారు, తక్షణమే మరమ్మతులు చేయాలని అదేవిధంగా మరిపెడ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన మన గ్రామానికి, వీధిలైట్లు కూడా సక్రమంగా లేవు అని వాపోయారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా దోమల మందు ప్రతి నెలకు మూడుసార్లు స్ప్రే చేయాలని తెలియజేశారు, ప్రభుత్వం కేంద్రీకరించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు చేసి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల పురుషోత్తం తాదూరి యాకయ్య, తాదూరి సతీష్, వెంకన్న, చెన్నబోయిన లాలయ్య, సత్యం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ నూతన సీఐ చంద్రమౌళి నియామకం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళిని నియమిస్తూ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన చంద్రమౌళి తాజాగా శాంతి భద్రతల విభాగానికి బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా సిఐ చంద్రమౌళి మాట్లాడుతూ డోర్నకల్ పిఎస్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను ఏలాంటి భయాందోళన చెందకుండా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యలకు చట్టం ద్వారా పరిష్కారం చూపిస్తామని సీఐ తెలిపారు. డోర్నకల్ పిఎస్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, తదితర అక్రమ దందాలను ప్రజల సహకారంతో నిర్మూలిస్తామని సి.ఐ వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ డోర్నకల్ పిఎస్ పరిధి లోని సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన తెలంగాణ బహుజన ఉద్యమ రథ సారథులను కలిసిన
## డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ బృందం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ లో బహుజన రాజ్యం లక్ష్యంగా భారత దేశ బహుజన ఉద్యమ రథ సారథి జాతీయ అధ్యక్షులు, నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి, మాజీ రాజ్య సభ సభ్యురాలు బహెన్ కుమారి మాయావతి జాతీయ సమన్వయ కర్త గా మాజీ ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ రావు , అలాగే మాజీ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ గా, అలాగే మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్పేట్ ఇబ్రామ్ శేఖర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ లక్నో లో 27 వ తారీకున జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనముగా నియామకం చేయబడిన ఇబ్రామ్ శేఖర్ నిన్న అనగా 29 వ తారికున రాజీవ్ గాంధీ విమానశ్రయం కు రావడం జరిగింది. ఈ సందర్భమును పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు వేలాది గా తరలి వచి 500 పై చిలుకు కార్లతో దాదాపు 5 వేల మంది కార్య కర్తల తో ర్యాలీ గా వచ్చి రాష్ట్ర కార్యాలయం లో నేషనల్ కోఆర్డినేటర్, సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్, స్టేట్ కోఆర్డినేటర్ లా ఆధ్వర్యం లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజక వర్గం నుండి మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను, డోర్నకల్ నియోజకవర్గం ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యం లో నియోజ్క వర్గ కార్యకర్తలు అధ్యక్షుల వారికి, నూతన రథ సారథులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ డోర్నకల్ లో 2023 శాసన సభ ఎన్నికల్లో బీజేపీ కంటే మనకు ఎక్కువ ఓట్లు వచ్చాయి అని గుర్తు చేస్తూ ఈ సారి ఇంకా బాగా కష్టపడాలి అని రాష్ట్ర అధ్యక్షులు గా అలాగే రాష్ట్ర కమిటీ తరుపున పూర్తి సహకారం ఉంటుంది అని , రాబోయే రోజులలో డోర్నకల్ నియోజక వర్గం మహిళా నియోజక వర్గం అయ్యే అవకాశం ఉంది అని తెలయ చేశారు, అంతకు ముందు మీడియా సమావేశం లో నూతన అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ తెలంగాణ లో బహుజన రాజ్యం స్థాపన కు మీరు ఇలాగే కష్టపడాలి అని, ఉత్తరప్రదేశ్ తరువాత ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాధికారం రావాలి అని కలలు కన్న కాన్షీరామ్ కలను మన నాయకురాలు బహెన్ కుమారి మాయావతి నాయకత్వం లో సహకారం చేసుకుందాము అని తెలియ చేశారు. అలాగే ఈ ఉద్యమం తప్ప ఏ ఉద్యమము మన బహుజనుల తల రాతలను మార్చదు అని కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచిన ఓటు తో కాన్షీరామ్ చెప్పిన విధముగా వారి పని విధానంలో ఓట్లు మావి సీట్లు మీవా ఇక పై చెల్లదు ఇక పై చెల్లదు అనే నినాదం తో మనం ముందుకు సాగాలి అని చెప్పడము జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఊరి నుండి కేవలం 5 మంది బహుజన ఉద్యమ శ్రేయోభిలాషులను గుర్తించి వారికి ఉద్యమ కొరకు కావలసిన విషయంగా ఎడ్యుకేట్ చేసి, వారిని ఉద్యమం కొరకు, మన ప్రజల కొరకు సంఘర్షించే విధముగా తయారు చేసి వారిని వ్యవస్థీకరించి ఉద్యమాన్నీ బలోపేతం చేయాలి అని తెలియ చేశారు. తప్పకుండా 2028 లో బహుజన రాజ్యమును తెలంగాణ లో వస్తుంది అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మరిపెడ మండల సెక్రటరీ నితిన్ నాయక్ , మరిపెడ మండల ఇ సీ సభ్యులు రామ రావు, తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో
### పనిచేస్తున్న వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

– ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి



**నారాయణ ఖేడ్ ఆగస్టు 30( సాక్ష్యం న్యూస్ )** జిల్లావ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ కాలేజ్ హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు ఏడు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు వెంటనే వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది రోజు పుటగడవని స్థితిలో కార్మికులు పనిచేస్తుంటే వారి కనీస వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు కావున వారికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని రక్షణ కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డులు సిబ్బంది యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

### భగవంతుని పట్ల ప్రతిఒక్కరు
## భక్తి భావం కలిగి ఉండాలి

– సీఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్ ఆగస్టు 30 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి శనివారం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్, ఎస్సై యాదగిరి గౌడ్, సీనియర్ పాత్రికేయులు దోనూరు రాంరెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

### వినాయక మండపాలను దర్శించుకున్న
### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**సికింద్రాబాద్, ఆగస్టు 30 (సాక్ష్యం)...** నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ పెయింటర్ అసోసియేషన్, భవాని నగర్, ఎర్రకుంట, మల్లాపూర్ లలోని వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని గణనాధుని దివ్య ఆశీస్సులు పొందుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో- కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధమల్ల గోపి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి, కళావతి పాల్గొన్నారు.

## వినాయకుని
## మండపం వద్ద కుంకుమ పూజలు

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 30. (సాక్ష్యం).** కామారెడ్డి పట్టణంలోని శ్రీ సాయి మణికంఠ అపార్ట్మెంటులో గణేశునికి కుంకుమ పూజలు



మహిళలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గణేష్ ని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరు కున్నారు. కార్యక్రమంలో మణికంఠ అపార్ట్మెంట్ మహిళలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

– జిల్లా కలెక్టర్ డా సత్య శారద

– రాత్రి వేళల్లో జ్యోతిబా పూలే పాఠశాలను సందర్శించిన కలెక్టర్







**ఖానాపురం ఆగస్టు30 (సాక్ష్యం న్యూస్ ) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. ఖానాపురం మండలం వజీనపల్లి నందుగల మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల (నెక్కొండ)ను జిల్లా కలెక్టర్ డా.సత్యశారద శనివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు , వంటశాల, స్టోర్ రూం ,కూరగాయలు భద్రపరిచే గది, హాస్టల్ పరిసరాలు, భోజన నాణ్యత, విద్యాబోధన విధానం, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినిలతో మమేకమై పలు అంశాలపై చర్చించారు. ఆటపాటలు ,యోగ వంటి అంశాలను తెలుపుతూ విద్యార్థినీలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థ మయ్యే రీతిలో గుణాత్మక విద్యను బోధించాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యతగల ఆహారం అందించాలని , బాలికల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పీసీఈఓ ,నర్సంపేట ఆర్డీఓ ఉమారాణీ , ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ ,జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ ,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గోన్నారు.

### రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను
## ఖండిస్తూ తొర్రూరు పట్టణ కేంద్రములో బీజేపీ నిరసన

– బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్





**ఆగస్టు 30 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి** బీహార్ యాత్రలో ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం సందర్భంగా పోలీసులకు బీజేపీ శ్రేణులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది.ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాందీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాందీ వరుస ఓటములతో తీవ్ర ఫ్రస్టేషన్ లో ఉండి పరుష పదజాలాన్ని వాడుతూ సంస్కార హీనంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు.ఓటు ఛోరీ అంటూ బీహార్ లో చేపట్టిన యాత్ర కు ప్రజల నుంచి ఏలాంటి స్పందన లేకపోవడంతో ప్రధాని నరేంద్ర మోడీ పై వ్యక్తిగత జీవితం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని, అది అతని అపరిపక్వకు నిదర్శనం అని,రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం కలగానే మిగిలిపోతుంది అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడల శేఖర్, రాపాక ప్రశాంత్, నడిగడ్డ సందీప్, జలగం రవి, ఛలపతి రాజ్, విజయ్ కుమార్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, జగదీష్, తేజస్, సాకేత్, సతీష్, ప్రణీత్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

### హతిరం బాబా మఠాన్ని తొలగిస్తే
## తీవ్ర పరిణామాలు: బంజారా నేతల హెచ్చరిక



**గాంధారి, ఆగస్టు 30 (సాక్ష్యం).** తిరుపతిలోని హతిరం బాబా మఠాన్ని తొలగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని కామారెడ్డి జిల్లా బంజారా సంస్కృతి పరిరక్షణ సభ్యులు లక్ష్మణ్ రాథోడ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎన్నో దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన హతిరం బాబా, శ్రీ వేంకటేశ్వర స్వామితో పాచికలు ఆడిన చరిత్రను గుర్తుచేస్తూ%-% ఆధ్యాత్మిక గౌరవానికి ప్రతీక అయిన ఈ మఠాన్ని కూల్చివేయాలనే ప్రయత్నాలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు.ఏడు గుట్టలను ఒకటే చేస్తా అన్నవారు పావురాల గుట్టలో కనుమరుగైన చరిత్రను మరచిపోకండి. బంజారా జాతి ఔన్నత్యానికి నిలువెత్తు చిహ్నం అయిన మఠాన్ని కసరత్తుగా తొలగించకండి” అని రాథోడ్ హెచ్చరించారు. ప్రభుత్వం పూనుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ పునర్నిర్మాణం చేయాలనుకుంటే ముందుగా లిఖితపూర్వక హామీతో బాండ్‌పేపర్‌పై ఇచ్చి, తిరుమల కిరీటం కంటే ఎత్తుగా హతిరం బాబా మందిరాన్ని యథాతథంగా నిర్మించాలి అని రాథోడ్ స్పష్టం చేశారు.“ఒక జాతి ఆధ్యాత్మిక గౌరవాన్ని దెబ్బతీసే నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలి” అని ఆయన డిమాండ్ చేశారు.



# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్



నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.



# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!

రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.

# సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు.



ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

# ప్రో కబడ్డీ చీఫ్ గెస్ట్‌గా వైభవ్

2025 ప్రో కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్‌గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్‌కు, నిర్వహకులు ఘన స్వాగతం పలికారు.

అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్‌పై బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్‌తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ



ప్లేయర్ పర్‌దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్‌దీప్ ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. 2025 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్‌లో డెబ్యూ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. కాగా, ఈ సీజన్‌ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్–తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 38– 35 తేడాతో తెలుగు టైటాన్స్‌ను ఓడించింది. అర్జున్ దేశ్వాల్ సూపర్ 10 నమోదు చేయగా, పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు సాధించాడు. ఈ ఇద్దరూ తమిళ్ తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

# మారని తెలుగు టైటాన్స్ తీరు

సీజన్లు గడుస్తున్నా.. కెప్టెన్లు మారినా.. కొత్త ఆటగాళ్లు వచ్చినా.. తెలుగు టైటాన్స్ రాత మాత్రం మారడం లేదు. ప్రొకబడ్డీ లీగ్ 12వ సీజన్‌ను కూడా తెలుగు టైటాన్స్ ఓటమితోనే ప్రారంభించింది. సాగర తీరం విశాఖ వేదికగా అంగరంగ వైభవంగా శక్రవారం మొదలైన ఈ టోర్నీలో తెలుగు టైటాన్స్ తీవ్రంగా



నిరాశపర్చింది. తొలి మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 35–38 తేడాతో తమిళ తలైవాస్ చేతిలో ఓటమిపాలైంది. విజయం కోసం ఆఖరి వరకు పోరాడినా ఫలితం దక్కలేదు. దేశ్వార్ 12 పాయింట్లతో తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పవన్ సెహ్రావత్ 9 పాయింట్స్ సాధించాడు. తెలుగు టైటాన్స్ తరఫున భరత్ హుడా 11 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఫస్టాఫ్‌లో ఇరు జట్లూ హోరా హోరీగా తలపడగా.. తలైవాస్ 14–13తో స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో పుంజుకున్న టైటాన్స్ ప్రత్యర్థిని ఆలౌట్ చేసి 19–14తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ సెహ్రావత్ అద్భుత ప్రదర్శనతో తలైవాస్ పుంజుకుని 28–28తో స్కోర్‌ను సమం చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన ఆ జట్టు విజయం కైవసం చేసుకుంది. బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ మధ్య జరిగిన రెండో మ్యాచ్ 32–32తో టై అయ్యింది. ఫలితం నిర్ణయించేందుకు కొత్త రూల్స్ ప్రకారం 5 రైడ్స్ ఆడించగా.. పుణెరి 6–4తో విజయం సాధించింది. బెంగళూరులో ఆకాశ్ షిండే(12) రాణించగా.. పుణెరి తరఫున ఆదిథ్య షిండే(9) సత్తా చాటాడు. ఈ టోర్నీని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించగా.. యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ, అథ్లెట్ జ్యోతి యర్రాజి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నేడు జరిగే పోటీల్లో యూపీ యోధాస్‌తో తెలుగు టైటాన్స్, గుజరాత్ టైటాన్స్‌తో యు ముంబా తలపడనుంది.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు

ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు



షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# డీపీఎల్‌లో రచ్చ రచ్చ..

## నితీష్ రాణా–దిగ్వేష్ రాఠీలకు జరిమానా

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025లో వాగ్వాదం తర్వాత నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలకు భారీ జరిమానా విధించారు. ఈ సంఘటన శుక్రవారం జరిగిన ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో జరిగింది. ఈ మ్యాచ్ వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ మధ్య జరిగింది. నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలు ఇద్దరూ మైదానంలో గొడవ పడడం, ఒకరికొకరు సైగలు చేసుకోవడం వల్ల వారిపై జరిమానా విధించారు. మ్యాచ్ తర్వాత డీపీఎల్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటన ప్రకారం.. నితీష్ రాణాతో గొడవ కారణంగా దిగ్వేష్ రాఠీకి 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. ఎనిమిదో ఓవర్‌లో నితీష్ రాణా దిగ్వేష్ వేసిన బంతులకు వరుసగా మూడు సిక్సర్లు కొట్టడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. నితీష్ రాణా రివర్స్ స్వీప్ చేసి సిక్స్ కొట్టిన తర్వాత వాతావరణం మరింత



హీటెక్కింది. దిగ్వేష్ రాఠీ ఇలా ఇబ్బందుల్లో పడటం ఇది మొదటిసారి కాదు. అంతకు ముందు ఐపీఎల్ 2025లో కూడా అతనికి మూడుసార్లు జరిమానా విధించారు. డీపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. ఆర్టికల్ 2.2 కింద క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించినందుకు దిగ్వేష్ రాఠీపై 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించినట్లు పేర్కొంది. అదేవిధంగా, నితీష్ రాణాకు ఆర్టికల్ 2.6ను ఉల్లంఘించినందుకు 50 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. నితీష్ రాణా ఎలిమినేటర్ మ్యాచ్‌లో 55 బంతుల్లో 134 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు 7 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ విజయంతో వెస్ట్ ఢిల్లీ లయన్స్ క్వాలిఫైయర్ 2లో స్థానం సంపాదించుకుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 30న ఈస్ట్ ఢిల్లీ రైడర్స్‌తో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ ఆగస్టు 31న సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌తో జరుగుతుంది. దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో వెస్ట్ దిల్లీ లయన్స్, సౌత్ దిల్లీ సూపర్ స్టార్స్ మధ్య దిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) 2025 ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే ఇరువురు ఆటగాళ్లు ఘర్షణ పడ్డారు. ఈ దూ–అర్–డై మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరాగా పోరాడాయి. ఈ మ్యాచ్‌లో దిగ్వేశ్ రాఠీ వేసిన మొదటి ఓవర్ రెండో బంతికి నితీశ్ రాణా ఫోర్ కొట్టాడు. ఆ తరువాత వరుస బంతుల్లో 3 సిక్సర్లు బాదాడు. తరువాత దిగ్వేశ్ వేసిన రెండో ఓవర్‌లోనూ నితీశ్ రెచ్చిపోయి ఆడాడు. ఒక ఫోర్, 2 సిక్స్‌లు కొట్టాడు. అప్పుడే దిగ్వేశ్ రాఠీ మైండ్ గేమ్ ఆడడం మొదలు పెట్టాడు. స్పీడ్‌గా వచ్చి బంతి వేసినట్లు యాక్ట్ చేశాడు. దీనితో నితీశ్‌కు చిర్రెత్తుకు వచ్చింది. దిగ్వేశ్ రాఠీ మరో బంతి వేసేటప్పుడు పక్కకు తప్పుకున్నాడు. దీనితో ఇరువురు ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం నడిచింది. చివరకి సహనం కోల్పోయిన నితీశ్ దూకుడుగా దిగ్వేశ్ వైపునకు వెళ్లాడు. ప్రమాదం గమనించిన ఎంపైర్లు, తోటి ఆటగాళ్లు అతన్ని ఆపడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున స్పిన్నర్ దిగ్వేశ్ రతి (25) ఆడిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం జరిగిన డీపీఎల్ మ్యాచ్‌లో, దిగ్వేశ్ రాఠీ తాను వేసిన రెండు ఓవర్లలో ఏకంగా 39 పరుగులు ఇచ్చాడు. అందులో 38 పరుగులు ఒక్క రాణానే కొట్టాడు. అయితే ఇదే మ్యాచ్‌లో నితీశ్ రాణా సహచరుడు క్రిష్ యాదవ్ కూడా ప్రత్యర్థి ఆటగాళ్లతో ఘర్షణ పడ్డాడు. కానీ ఈసారి నితీశ్ రాణా ఆ గొడవను ఆపాడు.

ఈ వీడియో కూడా ఫుల్ వైరల్ అయ్యింది. ఇంతకీ ఏం జరిగిందంటే? అమన్ భారతి వేసిన బంతికి భారీ షాట్ ఆడాలని క్రిష్ ప్రయత్నించాడు. కానీ బౌండరీ వద్ద ఉన్న అన్మోల్ శర్మ దానిని క్యాచ్ చేశాడు. దీనితో ఔట్ అయిన క్రిష్ ప్రత్యర్థి ఆటగాడితో గొడవకు దిగాడు. అయితే అంతకు ముందు దిగ్వేశ్‌తో గొడవ పడిన నితీశ్, ఈసారి గొడవలు వద్దు అంటూ తన సహచరుడిని అక్కడ నుంచి తీసుకెళ్లిపోయాడు. దీనితీ ఈ వీడియో కూడా వైరల్ అయ్యింది.

# దుల్కర్ సల్మాన్ 'వేఫేరర్ ఫిలిమ్స్' సాహసోపేతమైన అడుగు..

## భారతీయ సినిమాలో కొత్త అధ్యాయాన్ని లిఖించిన 'కొత్త లోక'

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన 'కొత్త లోక 1: చంద్ర' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. వేఫేరర్ పతాకంపై నిర్మించిన ఏడవ చిత్రం ఇది. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ మలయాళ చిత్రం కేరళ సరిహద్దులను దాటి విస్తృత ప్రశంసలు అందుకుంటోంది. చిత్రానికి మాత్రమే కాకుండా దుల్కర్ సల్మాన్ మరియు వేఫేరర్ ఫిలిమ్స్ వారి దార్శనికతకు కూడా ప్రశంసలు దక్కుతున్నాయి.

మలయాళ సినిమాలో ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా అత్యంత భారీస్థాయిలో, భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రాన్ని, ఇంత సాంకేతిక పరిపూర్ణతతో నిర్మించడం ద్వారా దుల్కర్ సల్మాన్ అసాధారణమైన అడుగు ముందుకు వేశారు. దీనిని ఓ మలయాళ నిర్మాత తీసుకున్న అత్యంత సాహసోపేతమైన మరియు దూరదృష్టితో కూడిన నిర్ణయాలలో ఒకటిగా వర్ణించవచ్చు. దీనితో ఒక కొత్త సూపర్ హీరో సినిమాటిక్ యూనివర్స్ ప్రారంభమైంది. మలయాళ సినిమా స్థాయిని పెంచడానికి, సరిహద్దులను దాటి విస్తరించేందుకు వేఫేరర్ ఫిలిమ్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. గతంలో మలయాళ



ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాలను అందించిన ఈ నిర్మాణ సంస్థ.. ఇప్పుడు 'కొత్త లోక 1: చంద్ర'తో పరిశ్రమలో ఒక మైలురాయిని నెలకొల్పింది. ఈ సినిమా ద్వారా దుల్కర్ సల్మాన్ వేసిన సాహసోపేతమైన అడుగు.. ఇప్పుడు భారతీయ సినిమా చరిత్రలోనే నిలిచిపోయింది. నటుడిగానే కాకుండా, నిర్మాతగా కూడా మలయాళ సినిమాకు దుల్కర్ సల్మాన్ చేసిన కృషి.. 'కొత్త లోక 1: చంద్ర' ద్వారా వ్రాయబడుతున్న చరిత్రతో పాటు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

'కొత్త లోక 1: చంద్ర' చిత్రం ఇంత గొప్పగా రూపుదిద్దుకోవడంలో డొమినిక్ అరుణ్ కీలక పాత్ర పోషించారు. రచయితగా, దర్శకుడిగా ఆయన సినిమాను అద్భుతంగా దృశ్యమానం చేసి, తన నైపుణ్యంతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి అద్భుతమైన విజువల్స్ అందించారు. ఇది నిజంగా మలయాళ సినిమానేనా అని ఆశ్చర్యపోయేలా విజువల్స్ ఉన్నాయి. కళా దర్శకులు బంగ్లాన్, జితు సెబాస్టియన్ తమ అసాధారణ ప్రతిభతో కథకు తగ్గట్టుగా మనోహరమైన, శక్తివంతమైన మరియు రహస్యమైన ప్రపంచాన్ని అద్భుతంగా నిర్మించారు. కథలోని భావోద్వేగ లోతును ప్రేక్షకులకు మరింత చేరువ చేసేలా గొప్ప నేపథ్య సంగీతం అందించిన స్వరకర్త జేక్స్ బెజోయ్ కి కూడా ప్రశంసలు అందుతున్నాయి. అలాగే చమన్ చాకో కూర్పు, అంతర్జాతీయ స్టంట్ నిపుణుడు యానిక్ బెన్ కొరియోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన బలాలుగా నిలిచాయి.

ఈ చిత్రానికి కేరళలో మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోంది. దాంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. టైటిల్ రోల్ పోషించిన కళ్యాణి ప్రియదర్శన్ తన అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకుంటున్నారు. ఇతర ముఖ్య పాత్రలలో కనిపించిన నస్లెన్, శాండీ, చందు సలీం కుమార్, అరుణ్ కురియన్, విజయరాఘవన్, శరత్ సభతో పాటు అతిథి పాత్రలు పోషించిన నటులు కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఈ సూపర్ హీరో సినిమాటిక్ యూనివర్స్ లో మొదటి భాగంగా వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. ప్రేక్షకుల హృదయాల్లో విజయవంతంగా బలమైన పునాది వేసింది.

'కొత్త లోక 1: చంద్ర' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో పంపిణీ చేశారు. ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో అద్భుతమైన వసూళ్లను సాధిస్తూ.. బాక్సాఫీస్ వద్ద తుఫాన్ సృష్టిస్తోంది. మొదటి షో నుండే థియేటర్ల వద్ద భారీ జనసందోహం కనిపించింది. ఇది సినిమా పట్ల ప్రేక్షకుల ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ చిత్రం అన్ని వర్గాల నుండి విశేష స్పందనతో ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. రాబోయే రోజుల్లో అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో ఘనతలు సాధిస్తుందనే నమ్మకాన్ని కలిగిస్తోంది.

ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు – జోమ్ వర్గీస్, బిబిన్ పెరుంబల్లి, అదనపు స్క్రీన్ ప్లే – శాంతి బాలచంద్రన్, మేకప్ – రోనాక్స్ జేవియర్, కాస్ట్యూమ్ డిజైనర్లు – మెల్వీ జె, అర్చన రావు, స్టిల్స్ – రోహిత్ కె సురేష్, అమల్ కె సదర్, ప్రొడక్షన్ కంట్రోలర్స్ – రిని దివాకర్, వినోష్ సురేష్ కైమోల్, చీఫ్ అసోసియేట్ – సుజిత్ సురేష్



### ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు, సాయి అభ్యాంకర్, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' నుంచి ఫస్ట్ గేర్ బూమ్ బూమ్ రిలీజ్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు.
ఫస్ట్ సింగిల్ – బూమ్ బూమ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటని సాయి అభ్యాంకర్ స్వరపరిచి పాడారు. ఎనర్జీటిక్ బీట్స్,ఆకట్టుకునే సాహిత్యంతో ఈ సాంగ్ యూత్ కి అద్భుతంగా కనెక్ట్ అవుతుంది.
సేనాపతి భరద్వాజ్ పాత్రుడు లిరిక్స్ చాలా ఫ్రెష్ గా వున్నాయి. దీప్తి సురేష్, భూమిక, సాయితో కలిసి అలపించిన పాట యూత్ ఫుల్ వైబ్ తో అదిరిపోయింది. విజువల్స్, సరదాగా గడిపే ఫ్రెండ్స్ గ్యాంగ్, ప్రదీప్ , మమిత కెమిస్ట్రీ, స్టైలిష్ డ్యాన్స్ మూవ్‌లతో సాంగ్ చాలా ట్రెండీగా వుంది.
ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్, లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్. భరత్ విక్రమన్ ఎడిటర్. ఈ దీపావళికి డ్యూడ్ కలర్‌ఫుల్, మ్యూజిక్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం , కన్నడ భాషలలో విడుదల కానుంది.

# ఘాటీ'లో 'దేశిరాజు' పాత్ర నాకోసమే రాశానని క్రిష్ గారు చెప్పడం చాలా సంతోషాన్నిచ్చింది..

## సినిమా అందరికీ కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: నటుడు విక్రమ్ ప్రభు

క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'ఘాటీ'. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నటుడు విక్రమ్ ప్రభు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ సినిమా చేయడానికి మిమ్మల్ని బాగా ఎగ్జైట్ చేసిన పాయింట్ ఏంటి?**

డైరెక్టర్ క్రిష్ గారిని చూసి నేను ఈ సినిమాకు ఓకే చెప్పా. ఆయన నన్ను కలిసి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యా. ఆయన చాలా పాజిటివ్ పర్సన్. చాలా ఎక్స్‌పీరియన్స్ ఉన్న డైరెక్టర్. నాకు కథ చెప్పడానికి ముందు 'ఘాటీ' వరల్డ్ ఎలా ఉంటుందో చూపించారు. అలాగే నన్ను ఈ రోల్‌కు ఎందుకు సెలెక్ట్ చేశారో అనే విషయం గురించి అరగంట సేపు చాలా క్లియర్‌గా వివరించారు. హైదరాబాద్‌లో నాకున్న ఫ్యాన్ బేస్ గురించి చెప్పారు. నా గత సినిమాల్లోని చాలా సీన్స్ గురించి చెబుతూ.. నిన్ను దృష్టిలో పెట్టుకునే 'దేశిరాజు' క్యారెక్టర్ రాశానని చెప్పారు. ఆ మాట నాకెంతో సంతోషాన్నిచ్చింది. ఆయనతో మాట్లాడాక సినిమా విషయంలో మా ఇద్దరి అభిప్రాయాలు సేమ్ అని అర్థమైంది. తర్వాత నా క్యారెక్టర్ గురించి ప్రెజెంటేషన్ ఇచ్చి స్టోరీ చెప్పారు.

**స్క్రిప్ట్ విన్నాక మీ రియాక్షన్ ఏంటి?**

స్క్రిప్ట్ చాలా ఫ్రెష్‌గా అనిపించింది. 'ఘాటీ' వరల్డ్ ప్రతి ఒక్కరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది. క్రిష్ గారు చాలా హోమ్ వర్క్ చేసి ఈ స్క్రిప్ట్ ప్రిపేర్ చేశారు. స్క్రిప్ట్‌లో నాకున్న సందేహాలన్నింటికీ ఆయన చాలా చక్కగా సమాధానాలిచ్చారు. అప్పుడు



నాకు స్క్రిప్ట్‌పై కాన్ఫిడెన్స్ పెరిగి ఓకే చెప్పా. ఇందులో నా ఫేవరెట్ యాక్టర్ అనుష్క గారు ఉండడం నాకు ఇంకా హ్యాపీ.

**ఇది మీ ఫస్ట్ డైరెక్ట్ తెలుగు ఫిల్మ్ కదా? ఎలా అనిపిస్తోంది?**

నేను తెలుగులో చిరంజీవి గారికి, నాగార్జున గారికి పెద్ద ఫ్యాన్‌ని. వాళ్ల సినిమాలు ఎన్నోసార్లు థియేటర్‌లో చూశా. అలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు నేను డైరెక్ట్ సినిమా చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా అనిపిస్తోంది.

**డైరెక్ట్ తెలుగు సినిమా చేయాలని ఎప్పుడూ ప్లాన్ చేయలేదా?**

తెలుగు సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. కానీ నా లైఫ్‌లో ప్లాన్ ప్రకారం ఏదీ జరగలేదు. నేను డైరెక్టర్ అవుదామనుకుంటే యాక్టర్ అయ్యా. అందుకే నా హార్ట్ ఏం చెబితే అదే చేసుకుంటూ వెళ్తున్నా. అనుష్క గారితో కలిసి నటించే ఛాన్స్ గతంలో ఒకసారి మిస్ అయింది. 'రుద్రమదేవి'లో అల్లు అర్జున్ గారు చేసిన గోనగన్నారెడ్డి పాత్రను గుణశేఖర్ గారు ఫస్ట్ నాకే చెప్పారు. కానీ అప్పుడు నాకు కుదరలేదు. అల్లు అర్జున్ గారు ఆ పాత్రకు వందశాతం న్యాయం చేశారు.

**క్రిష్ గారి గురించి చెప్పండి?**

క్రిష్ గారి డైరెక్షన్‌లో పని చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా అనిపించింది. ఆయనతో ఏదైనా ప్రాబ్లం అంటే ఆయన పొయెటిక్‌గా ఉండడమే. సీన్స్ విషయంలో చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. ప్రతి సీన్ కూడా ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా తీశారు. అనుష్క గారితో పాటు మిగతా నటీనటులంతా స్క్రిప్ట్‌లో ఉన్నది ఉన్నట్లు చేశారు.

**మీ ఫాదర్ ప్రభు గారితో కలిసి మళ్లీ మిమ్మల్ని ఎప్పుడు చూడొచ్చు?**

నాన్నగారితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవాలని నాకూ ఉంది. కానీ మేమిద్దరం కలిసి స్క్రీన్ మీద కనిపించడం కోసం అవసరం లేకున్నా ఏదో ఇరికించి పెట్టినట్లు కాకుండా నిజంగా కథలో ప్రాముఖ్యం ఉంటే చూసే ప్రేక్షకులకు కూడా ఆనందంగా ఉంటుంది. అలాంటి స్టోరీ వస్తే చేయానికి సిద్ధంగా ఉన్నా.

**'ఘాటీ'లో యాక్షన్ సీన్స్ గురించి?**

యాక్షన్ సీన్స్ చేయడం అంటే నాకు చాలా ఇష్టం. చాలా ఎంజాయ్ చేస్తూ చేశా. యాక్షన్ సీన్స్ చిత్రీకరణలో డీఓపీ పాత్ర ఇందులో చాలా కీలకం. డీఓపీ మనోజ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ పర్సన్. మిగతా సినిమాల్లో కంటే ఇందులో ఫైట్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి.

**'దేశిరాజు' క్యారెక్టర్ మీకు ఏదైనా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది?**

నటులకు ప్రతి క్యారెక్టర్ ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. ఇందులో నా పాత్ర మాట్లాడే భాష ఛాలెంజింగ్‌గా అనిపించింది.

**అనుష్కగారిలో కలిసి పని చేయడం ఎలా అనిపించింది?**

అనుష్క గారికి నేను అభిమానిని. ఆమె పేరుకు తగ్గట్టు నిజంగా ఎంతో స్వీట్ పర్సన్. ఆమె ఎంత స్వీట్ పర్సనో అంతే పవర్‌ఫుల్ కూడా. ఆమె తన కళ్లతోనే అన్ని హావభావాలూ పలికించగలరు.

**మ్యూజిక్ డైరెక్టర్ సాగర్ గారి గురించి చెప్పండి?**

నటీనటులు ఎంత పర్ఫార్మ్ చేసినా.. డీఓపీ ఎంత అద్భుత దృశ్యాలు చిత్రీకరించినా వాటికి జీవం పోసేది సంగీతమే. అలాంటి అద్భుతమైన సంగీతాన్ని సాగర్ అందించారు. అది మీరు థియేటర్‌లో సినిమా చూస్తున్నప్పుడు కచ్చితంగా ఫీల్ అవుతారు.

**నిర్మాతల గురించి చెప్పండి..**

ఈ సినిమా నిర్మాతలతో కలిసి పని చేయడం చాలా కంఫర్ట్ అనిపించింది. రెగ్యులర్ సినిమాలు చేయడం వేరు ఈ సినిమా చేయడం వేరు. ఎంతో ప్యాషన్ ఉంటే తప్ప ఇలాంటి సినిమాలు చేయడానికి ముందుకు రాలేరు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానో సినిమా చూశాక మీకు అర్థమవుతుంది.

# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత

### భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు

అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు–చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా



కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు–ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు–కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు.

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారు మోగ్లీ గ్లింప్స్ లాంచ్ చేయడం గ్రేట్ హానర్

నాని అన్న వాయిస్ ఓవర్ తో మా కంటెంట్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు: గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో హీరో రోషన్ కనకాల

-గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసిన రోషన్ కనకాల, సందీప్ రాజ్, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మోగ్లీ 2025 గ్లింప్స్- గ్లింప్స్ కు నేచురల్ స్టార్ నాని వాయిస్ ఓవర్

బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ గా డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల, తన అప్ కమింగ్ మూవీ మోగ్లీ 2025 లో పూర్తిగా భిన్నమైన పాత్రలో నటిస్తున్నారు. తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025, పోస్టర్లు, పుట్టినరోజు స్పెషల్ గ్లింప్స్ తో మంచి బజ్ క్రియేట్ చేసింది.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ది వరల్డ్ ఆఫ్ మోగ్లీ గ్లింప్స్ ను లాంచ్ చేశారు. గ్లింప్స్ నాని వాయిస్ తో ప్రారంభమవుతుంది. 2025 లో అటవీ నేపథ్యంలో జరిగే ప్రేమకథను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఒక యువకుడు గ్యాంగ్ స్టర్, స్మగ్లర్ గా కాకుండా, ప్రేమికుడిగా 30 మందిని పరిగెత్తిస్తాడనే నెరటివ్ చాలా ఆసక్తికరంగా ఉంది.

దర్శకుడు సందీప్ రాజ్ ప్రేమకథను ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఫ్రెష్ విజువల్స్, హత్తుకునే ఎమోషన్స్ తో అద్భుతంగా చూపించారు. హీరో పట్టణ జీవితంతో



పరిచయం లేనివాడు కానీ అడవిలో మాత్రం తనకి తిరుగులేదు. నాని వాయిస్ ఓవర్ కథనానికి మరింత డెప్త్ ని యాడ్ చేసింది

రోషన్ కనకాల రగ్గడ్ ఇంటెన్స్ అవాతర్ లో అదరగొట్టాడు. అతను గుర్రంపై దూసుకెళ్లే విజువల్స్ నెక్స్ట్ లెవల్ లో వున్నాయి. బండి సరోజ్ కుమార్ విలన్ గా ఇంపాక్ట్ క్రియేట్ చేశారు, రోషన్ లవర్ గా సాక్షి మడోల్కర్ అద్భుతంగా కనిపించింది. వారి కెమిస్ట్రీ, లిప్–లాక్ సీక్వెన్స్ ఇంటెన్స్ లవ్ స్టోరీని ప్రజెంట్ చేస్తున్నాయి. హర్ష చెముడు కీలక పాత్రలో కనిపించారు సినిమాటోగ్రాఫర్ రామ మారుతి అద్భుతమైన విజువల్స్ అందించగా, కాలా భైరవ పవర్ ఫుల్ మ్యూజిక్ ఎమోషన్ ని మరింత ఎలివేట్ చేసింది. నిర్మాణ విలువలు గ్రాండ్ స్కేల్ లో వున్నాయి.

ఈ చిత్రానికి కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. నటరాజ్ మాదిగొండ యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. అద్భుతమైన కథనంతో మోగ్లీ 2025 ఒక ఇంటెన్స్, ఎమోషనల్ ప్రేమకథని ప్రామిస్ చేస్తోంది. ఈ గ్లింప్స్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేయడం ఆడియన్స్ అఫీషియల్ రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తున్నారు.

గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మా గ్లింప్స్ లాంచ్ చేసిన రామ్ చరణ్ గారికి ధన్యవాదాలు. చరణ్ గారు మా అందరికీ స్ఫూర్తి. ఆయన మా గ్లింప్స్ లాంచ్ చేయడం హానర్ గా భావిస్తున్నాం. నేచురల్ స్టార్ నాని అన్న తన వాయిస్ ఓవర్ తో మా కంటెంట్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకువెళ్లారు. ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. విశ్వ ప్రసాద్ గారు ఎన్నో అద్భుతమైన సినిమాలు తీస్తున్నారు. మా సినిమాకి కూడా ఎంతో పాషన్ తో ఏ లోటు లేకుండా చూసుకున్నారు. సందీప్ ఈ సినిమాతో ఒక మ్యాడ్ నెస్ క్రియేట్ చేశా.రు మీరందరూ కూడా విట్నెస్ చేయబోతున్నారు. మీ అందరి కోసం ఒక అద్భుతమైన సినిమాని చేశాము. మీరందరూ చూస్తారని కోరుకుంటున్నాను.

నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. గ్లింప్స్ లాంచ్ చేసిన రామ్ చరణ్ గారికి థాంక్యూ. వాయిస్ ఓవర్ ఇచ్చిన నాని గారికి థాంక్ యూ. కేఎల్ యూనివర్సిటీకి థాంక్యూ. ఇక్కడ ఎంటర్టైన్మెంట్ కూడా ఒక సబ్జెక్టుగా ఉందని విన్నాను. తప్పకుండా యంగ్ టాలెంట్ తో కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756